జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 241 విశాఖపట్నం | మంగళవారం 17 మే 2022 | 8 పేజీలు | వెల : 5.00



విజయవాడ నగరంలో రాఘవయ్య పార్క్ వద్ద గల మన ఆఫీస్ లో స్నేహా గ్రూప్ సభ్యులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు 40 మంది వరకు అవకాశం కల్పించబడును

వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు

9000621111, 9440137451




# రాజ్యసభ లెక్కలు... ఫ్యాన్ ఖాతా...

విజయవాడ, మే 16, :దేశవ్యాప్తంగా ఖాళీ అవబోతున్న 57 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. కేంద్ర ఎన్నికల సంఘం గురువారం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఆయా స్థానాలకు ఈ నెల 24న నోటిఫికేషన్ జారీ కానుంది. నామినేషన్ల స్వీకరణకు తుది గడువు ఈ నెల 31వ తేదీ గా నిర్ణయించారు. జూన్ 1న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. జూన్ 3వ తేదీ వరకు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. ఇక జూన్ 10వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ ముగిసిన తర్వాత అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉండనుంది. జూన్ నుంచి ఆగస్టు నెల వరకు 15 రాష్ట్రాల్లో మొత్తం 57 రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. వీటన్నింటికీ కలిపి ఎన్నికల సంఘం ఒకేసారి షెడ్యూల్‌ను విడుదల చేసింది. తెలుగు రాష్ట్రాల్లో 6 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో 4, తెలంగాణలో 2 స్థానాలు ఖాళీ అవుతున్నాయి. తెలంగాణ నుంచి టీఆర్ఎస్ ఎంపీలు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, ధర్మపురి శ్రీనివాస్ పదవీకాలం ముగియనుంది. జూన్ 21న ఏపీ నుంచి బీజేపీ ఎంపీలు సురేశ్ ప్రభు, టీజీ వెంకటేశ్, సుజనా చౌదరి, వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి రిటైర్ అవుతున్నారు. అసెంబ్లీలో సంఖ్యాబలం రీత్యా తెలంగాణలోని 2 స్థానాలను టీఆర్ఎస్, ఏపీలో 4 స్థానాలను వైసీపీ కైవసం చేసుకోనున్నాయి. రాష్ట్ర శాసన సభలో మొత్తం 175 స్థానాలకు గాను 150 వైఎస్సార్‌సీపీ సొంతం చేసుకుంది. 23 స్థానాల్లో టీడీపీ, ఒక స్థానంలో జనసేన ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఒక్కో స్థానంలో గెలవడానికి సగటున 44 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం. (మిగతా 2లో..)

# వైఎస్సార్ రైతు భరోసా.. నగదు జమ

## రైతుల ఖాతాల్లో నగదు జమ చేసిన సీఎం జగన్



అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి: వైఎస్సార్ రైతు భరోసా కింద 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అర్హత పొందిన 50,10,275 రైతు కుటుంబాలకు తొలి విడతగా రూ.3,758 కోట్ల పెట్టుబడి సాయం ప్రభుత్వం అందించింది.ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన వేదికపై నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం కంప్యూటర్‌లో బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేశారు. గతానికి, ఇప్పటికీ ఉన్న తేడాను గమనించండి: సీఎం జగన్ ప్రశ్నించాల్సిన సమయంలో చంద్రబాబును దత్తపుత్రుడు, ఈనాడు, ఏబీఎన్, టీవీ5 ఎందుకు ప్రశ్నించలేదని సీఎం జగన్ మండిపడ్డారు. గత ప్రభుత్వం, మన ప్రభుత్వం మధ్య తేడాను ప్రజలు గమనించాలి. రైతు భరోసా పథకం గతంలో ఉండేదా?. మూడేళ్లలో అర కోటికిపైగా రైతులకు రైతు భరోసా పథకం ద్వారా రూ.23,875 కోట్లు నేరుగా రైతన్నల ఖాతాల్లో జమ చేశాం. రాష్ట్ర చరిత్రలో ఇంత సహాయపడిన ప్రభుత్వాన్ని ఏనాడైనా చూశారా?. రైతన్నలకు ప్రతి అడుగులోనూ తోడుగా ఉంటున్నాం. ఉచిత పంటల బీమా ద్వారా 31 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరింది. చంద్రబాబు హయాంలో రైతులను మోసం చేస్తే దుష్ట చతుష్టయం ప్రశ్నించలేదు. రైతుల గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు ఉందా?.ఎక్కడా లంచాలు లేవు. వివక్ష లేదు. ఓటు వేసినా వేయకపోయినా మంచి చేసే పని జరుగుతోంది. కేంద్రం ప్రకటించని పంటలకు కూడా మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తున్నాం. గతానికి, ఇప్పటికి ఉన్న తేడాను రైతులు గమనించాలని సీఎం జగన్ విజ్ఞప్తి చేశారు. గణపవరంను భీమవరం జిల్లాలో కలుపుతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. కొల్లేరులో రీ సర్వేకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

**దత్తపుత్రుడు ఎందుకు ప్రశ్నించలేదు: సీఎం జగన్**

మూడేళ్లలో రాష్ట్రంలో కరువు లేదు. ఆహార ధాన్యాల ఉత్పత్తి సగటున 16 లక్షల టన్నులు పెరిగింది. గత ప్రభుత్వంలో (మిగతా 2లో..)

# ముందస్తు నీటి విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



కడప , ప్రజాపాలన ప్రతినిధి,: రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ముందస్తుగానే వ్యవసాయానికి సాగునీటిని విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గురువారం సమావేశమైన ఏపీ క్యాబినెట్ తీర్మానించింది. ఈ విషయాన్ని రైతాంగానికి తెలియజేసింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం వర్షాలు కురుస్తుండడంతో సాగునీటికి కొరత లేదు. ఖరీఫ్‌కు ముందస్తుగా నీటిని విడుదల చేస్తే నవంబరు, డిసెంబరు వరకు రైతులు పంటలు సాగు చేసుకుని తుపానుల వల్ల నష్టపోయే పరిస్థితి ఉండదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వచ్చే ఖరీఫ్‌కు ముందస్తుగానే నీటిని విడుదల చేయాలని నిర్ణయించింది. రైతాంగం ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తోంది.

**సాగునీటి వనరుల్లో పుష్కలంగా నీరు**

జిల్లాలోని జీఎన్ఎస్ఎస్, తెలుగుగంగ ప్రాజెక్టుల పరిధిలోని అన్ని సాగునీటి వనరులలో ప్రభుత్వం ముందస్తుగానే నీటిని నింపింది. గత ఏడాది నింపిన నీరు ఇప్పటికీ అలాగే ఉంది. జీఎన్ఎస్ఎస్ పరిధిలోని గండికోట, మైలవరం, వామికొండ, సర్వరాయసాగర్, చిత్రావతి, పైడిపాలెంతోపాటు అటు తెలుగుగంగ పరిధిలోని ఎస్ఆర్-1, ఎస్ఆర్-2, బ్రహ్మంసాగర్ రిజర్వాయర్లలో నీరు ఉంది. ఈ రెండు సాగునీటి వనరుల పూర్తి నీటి సామర్థ్యం 76.608 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ఈ ప్రాజెక్టుల్లో 55.117 టీఎంసీల నీరు ఉంది. (మిగతా 2లో..)

# దేశంలోకి నైరుతి ఆగమనం.. ఏపీలో కురుస్తున్న వర్షాలు

దేశంలోకి నైరుతి రుతుపవనాలు వచ్చేశాయి. అండమాన్ వద్ద తీరాన్ని తాకడంతో రుతుపవనాల ఆగమనం ప్రారంభమైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. కాగా, ఈ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో జల్లులు పడుతున్నాయి. రాయలసీమలోని కొన్ని చోట్ల పిడుగులు పడ్డట్టు వార్తలొస్తున్నాయి. కూలీలు, బయట తిరిగే వారు ఉరుములు, మెరుపుల సమయంలో జాగ్రత్తగా ఉండాలని, ఎత్తైన ప్రదేశాలు, పెద్ద పెద్ద చెట్ల నీడన ఉండొద్దని అధికారులు సూచిస్తున్నారు.

# నల్లారికి ఢిల్లీ నుంచి పిలుపు..

## అస్త్రసన్యాసం చేసిన వ్యక్తికి ఏపీ కాంగ్రెస్ పగ్గాలు



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి : ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతగా, ముఖ్యమంత్రిగా ఉన్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపొచ్చింది. ఏపీ, తెలంగాణ విడిపోయిన సందర్భంలో సొంత పార్టీ పెట్టి ఎన్నికల బరిలో దిగిన కిరణ్‌రెడ్డి చాలా కాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. సొంత పనుల్లో బిజీ అయిన ఆయన ఎవరైనా పొలిటికల్ లీడర్లు పలకరిస్తే మినహా ఎవరికీ టచ్‌లో కూడా రావడం లేదు. మార్నింగ్ వాక్ టైమ్‌లో కేబీఆర్ పార్క్ వద్ద పలుమార్లు ఆయనను పలకరించేందుకు చాలా మంది లీడర్లు ట్రై చేసినా సో సోగా మాట్లాడుతూ తన పనులేవే తను చూసుకుంటున్నారు. కంప్లీట్‌గా రాజకీయ సన్యాసం స్వీకరించినట్టున్న నల్లారికి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ నుంచి పిలుపు రావడంతో అంతటా చర్చనీయాంశంగా మారింది. ఒక్కసారిగా (మిగతా 2లో..)

# బిజెపికి రాజీనామా చేసిన రావెల కిశోర్ బాబు



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి :బిజెపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు ఏపీ మాజీ మంత్రి ..బిజెపి నేత రావెల కిశోర్ బాబు. రాజీనామా లేఖను ఏపీ బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సోము వీర్రాజుకు పంపారు. తన వ్యక్తిగత కారణాలతోనే బీజేపీని వీడుతున్నానని, పార్టీ నేతలు అన్యథా భావించవద్దని ఆయన తన రాజీనామా లేఖలో విజ్ఞప్తి చేశారు. ఏపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్న రావెల%ొా% కొన్ని నెలల నుంచి ఆయన పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా లేరు. కిశోర్ బాబు ఐఆర్ఎస్ అధికారిగా పనిచేశారు. 2014 లో టీడీపీలో చేరారు. ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. గెలుపొందారు. గెలవడమే ఆలస్యం మంత్రి పదవి కూడా లభించింది. చంద్రబాబు కేబినెట్‌లో సాంఘిక, గిరిజన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత జరిగిన కేబినెట్ విస్తరణలో మంత్రి పదవి పోయింది. 2019 ఎన్నికల సమయంలో టీడీపీకి గుడ్ బై చెప్పేసి, పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేనలో చేరారు. ప్రత్తిపాడు నుంచి జనసేన పక్షాన బరిలోకి దిగారు. ఈ ఎన్నికల్లో ఓడిపోయారు. మళ్లీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. బీజేపీలో చేరారు. కొన్ని రోజులు ఉన్నారు. ఇప్పుడు బీజేపీకి రాజీనామా చేసేశారు.

# కేంద్ర హోంశాఖకు టీడీపీ ఎంపీల లేఖలు..

## ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేపట్టాలని విజ్ఞప్తి.



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార పార్టీ ప్రతీకార రాజకీయాలకు, కక్షసాధింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తూ తెలుగుదేశం పార్టీ ఎంపీలు కనకమేడల రవీంద్ర కుమార్, కే. రామ్మోహన్ నాయుడు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, హోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లాకు విడివిడిగా లేఖలు రాశారు. మాజీ మంత్రి నారాయణ అరెస్టు, ప్రతిపక్ష నేతల ఫోన్ ట్యాపింగ్, వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారులకు బెదిరింపులు సహా పలు అంశాలను ఈ లేఖల్లో ప్రస్తావించారు. అధికార వైఎస్సార్సీపీ నేతలు రాజకీయ ప్రత్యర్థులైన తెలుగుదేశం నేతలపై కక్షసాధింపు చర్యలకుపాల్పడుతూ అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఆర్టికల్ 19, 21ను ఉల్లంఘిస్తూ ఫోన్లను ట్యాప్ చేస్తున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ విషయాన్ని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వయంగా మీడియా సమావేశంలోనే అంగీకరించారని లేఖలో పేర్కొన్నారు. (మిగతా 2లో..)


ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?

అయితే రండి.

రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్

మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)

రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం

అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని

(Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి

AP : 88869 11944

TS : 76600 27678, 88860 90484

# నేర చరిత్ర గల వారిని టీడీపీ పెంచి పోషిస్తుంది: వైసీపీ మహిళా నేతలు



నరసరావుపేట.మే 16. (ప్రజాపాలన ప్రతినిధి): మానుకొండ జాహ్నవి లాంటి నేర చరిత్ర గల వ్యక్తులను టీడీపీ పెంచిపోషిస్తుందని నరసరావుపేట్ల వైసీపీ మహిళా నేతలు మండిపడ్డారు. డ్రగ్స్, గంజాయి లాంటి సంస్కృ తిని టీడీపీ తన శ్రేణులకు అలవాటు చేస్తుందని స్వచ్ఛ్ ఆంధ్రా కార్పొరేషన్ డైరెక్టర్ సుజాతా పాల్ ఆరోపించారు. జాహ్నవి అసలు పేరు జెన్ని నెహ్రూ అని.. హర్ద్ హైస్కూల్ లో పదో తరగతి వరకు చదివిందని తెలిపారు. లేడి డాన్ గా చలామణీ అయ్యేందుకు కులాన్ని అడ్డంపెట్టుకుని మోసాలకు పాల్పడుతుందని అన్నారు. తన వద్దే గుర్రం జాషువా మనవరాలిని అని చెప్పి విగ్రహ ఏర్పాటుకు రూ.4500 తీసుకుందని ఆరోపించారు. ప్రశాంతంగా ఉండే వరవకట్ట ప్రాంతంలో టీడీపీ వాళ్లు అలజడులు సృష్టించేందుకే గంజాయి, డ్రగ్స్ స్మగ్లింగ్ కు కేరాఫ్ అడ్రెన్ గా నరసరావుపేట మారిందని విమర్శించారని అన్నారు. ఇప్పుడు ఈ గంజాయి సరఫరా ముఠా అరవింద బాబు శిబిరంలోనే ఉన్నారని.. వారందరిని టీడీపీ పెంచి పోషిస్తోందని నిప్పులు చెరిగారు. కుల వ్యవస్థ, హత్యా రాజకీయాలు, వ్యభిచారం, మహిళలపై దాడులు చేసే నైజం.. చంద్రబాబు అనుచర గణానికే చెందిందని దుయ్యబట్టారు. నిజాయితీగా ఉండే డాక్టర్ గోపిరెడ్డి మీద బురద జిల్లాలని ప్రయత్నిస్తే అది తిరిగి వారి మీదే పడుతుందని అన్నారు. జిల్లా మహిళా నాయకురాలు అనిలా మాట్లాడుతూ... జాహ్నవిది ఆది నుంచే నేరచరిత్ర అని అన్నారు. 2018లో కేసులో టాస్క్ ఫోర్స్ వారు విచారణకు తీసుకెళ్తే రూ.4 లక్షలు మోసం చేసి తీసుకున్నా అని ఆమె అంగీకరించిన విషయాన్ని వివరించారు. తెలంగాణ పోలీసులు జాహ్నవిని అరెస్ట్ చేశారు కాబట్టి టీడీపీ వారు సెలెంట్ గా ఉన్నారని... అదే ఏపీ పోలీసులు అరెస్ట్ చేసి ఉంటే ధర్నాలు, రాస్తారోకోలతో గోలగోల చేసి రాత్రికి రాత్రి బెయిల్ తీసుకువచ్చే వారని అన్నారు. గంజాయి మొక్కలను పశువులకు వేసే మేత అని చెప్పినా ఆశ్చర్యం లేదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పాలపర్తి సామ్రాజ్యం మాట్లాడుతూ... జాహ్నవి లాంటి వారి వల్లే సమాజంలో మహిళలకు కశక్తం వస్తుందని అన్నారు. సొంత అన్నలా జగన్ రాష్ట్రంలోని మహిళలను చూస్తుంటే.. స్వార్థ రాజకీయాల కోసం టీడీపీ మహిళలను అడ్డం పెట్టుకుంటుందని అన్నారు. ఇలాంటి వారు టీడీపీలో చాలా మంది ఉన్నారని.. వారిని పార్టీ నుంచి తీసేసి అరవింద బాబు గారు తమ విలువ కాపాడుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జీ. శంకరమ్మ, పాలపర్తి విజయ, శేషమ్మగారు, ద్వారకా, విజయమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసం అయిన మేరీమాత విగ్రహాన్ని పరిశీలించిన మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట: 16-మే( ప్రజా పాలన ప్రతినిధి) లియడ్లపాడు దగ్గర ఎర్రకొండ పై రహదారి మాత వేంచేసి ఉన్న మేరీమాత,యేసుక్రీస్తు విగ్రహాలను ఆగంతకులు ధ్వంసం చేయడం జరిగింది.ఈవిషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు,కృష్ణ-యన్.టి.ఆర్. జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ అక్కడకు చేరుకుని అంతా పరిశీలించి జరిగిన సంఘటనను ఖండిస్తూ.. మన చిలకలూరిపేటలో తమ మతాన్ని పూజించటం,ఇతర మతాలను గౌరవించడం మాత్రమే ఇక్కడ ప్రజలకు తెలుసునని గతంలో ఎన్నడూ ఇలాంటి సంఘటనలు జరగలేదన్నారు. ఇంతటి దుశ్చర్యకు పాల్పడిన నిందితులను పట్టుకుని,వారిని కఠినంగా శిక్షించాలని అధికారులను కోరారు. మేరీమాత,యేసుక్రీస్తు ప్రభువు విగ్రహాలను వెంటనే నూతనంగా ప్రతిష్టించాలని సంఘస్తులను కోరారు.ఈకార్యక్రమంలో వారివెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గేరా.లింకన్ ,పట్టణ యువజన విభాగ అధ్యక్షులు సాతులూరి. కోటి, హిదాయితుల్లా,శరత్ చంద్,యం.వి.రత్నారెడ్డి,రావూరి. దాసు ,రసూల్, దొప్పలపూడి.హరిబాబు, రత్నకుమార్,ఆనంద్ ,జమీర్ , హామద్ , నరేంద్రరెడ్డి ,బషీర్,కళ్యాణ్ (%వీఖ%),చెన్నూరి. శివ,కొమ్మతోటి.రాజేష్ తదితరులున్నారు.

## రైతు భరోసా జాబితా నుంచి 5,320 మంది తొలిగింపు



చిలకలూరిపేట: 16-మే (ప్రజా పాలన ప్రతినిధి) పల్నాడు జిల్లాలో 5,320 మంది రైతులను రైతు భరోసా జాబితా నుంచి తప్పించారు. వివిధ కారణాలతో కోత విధించడం దారుణమని రైతులు విమర్శిస్తున్నారు. సోమవారం రైతు భరోసా సొమ్మును రైతుల ఖాతాల్లో రూ. 182.62 కోట్లు జమ చేయనున్నది. ఇన్ కం ట్యాక్స్, ఒకే కుటుంబం కార్డ్, కుటుంబంలో ఎవరైనా ఉద్యోగం చేస్తున్న, ఏదైనా చిరు వ్యాపారం చేస్తూ జిఎస్టి ఉన్నవారికి భరోసా రద్దు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

## రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



విజయవాడ మే 15 ప్రజా పాలన ప్రతినిధి:సోమ వా రం జిల్లా వ్యాప్తంగా నాలుగో విడత మంజూరైన రైతు భరోసా నగదు చెక్కులను స్థానిక బి-కన్వెన్షన్ హల్ నందు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీ రావు,నందిగామ నియోజకవర్గ శాసనసభ్యులు మొండితొక జగన్ మో హన్ రావు,ఎమ్మెల్సీ మొండితొక అరుణ్ కుమార్ ర్ల తో కలిసి రైతులకు సోదరులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభానుచెక్కులను అందజే శారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరు సగా నాలుగో విడత కూడా రాష్ట్రంలో ని రైతాంగానికి రైతు భరోసా నగదు అందివ్వడం జరిగిందని,దేశం లో ఎక్కడా లేని విధంగా కోట్ల రూపాయలు నేరుగా ఎ టువంటి దళారీ విధానం లేకుండా రైతులు ఎకౌంటు లో రూ.13500/- జమ చేయడం జరుగుతుంద ని, ఈయేడాది రూ.3758 కోట్ల రూపాయలురాష్ట్రంలోని రైతులకు సాయం కింద అందించిన ఏకైక ప్రభుత్వం వైసీపీ మాత్రమే అని, నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రా మానికివ్యవసాయ పరికరాలు వచ్చే లా ప్రయత్నం చే సామని, రాష్ట్ర రైతాంగం యావత్తు వైఎస్సార్ ప్రభు త్వం వైపు ఉండడం కొంతమంది జీర్ణించుకోలేక లేని పోని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు అని కానీ మీకు తెలుసు మీకు జరిగే మంచి అని, మీరే నిజమైన న్యా య నిర్ణేతలు అని రాబోయే రోజుల్లో ఆదర్శానికి తగి న గుణపాఠం చెబుతారని తెలిపారు.తదనంతరం వివిధ గ్రామాలలో సబ్సిడీపై మంజూరైన వ్యవసాయ పరికరాలను ట్రాక్టర్లను లబ్ధిదారులకుఅందజేశారు.ఈ కార్యక్రమంలో కే డి సి సి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగే శ్వరరావు,మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జిల్లా వ్యవసాయ అధికారి విజయభారతి,రాష్ట్ర భ ట్రాజు కార్పొరేషన్ చైర్మన్ గీతాంజలి దేవి,గ్రంథాలయ చైర్మన్ అన్నపూర్ణ,నందిగామ ఆర్ డి ఓ రవీంద్ర బాబు,జడ్పీటీసీ వైస్ చైర్ పర్సన్ శ్రీదేవి,పట్టణ మున్సి ప ల్ వైస్ చైర్మన్లు , వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నా రు.

## మేరీమాత, యేసు ప్రభువు విగ్రహాలను ధ్వంసం చేయడం ఉన్మాద చర్య.. :ప్రత్తిపాటి



చిలకలూరిపేట: 16-మే (ప్రజా పాలన ప్రతినిధి) ఇది ఉన్మాదులు చేసే చర్య మాత్రమే ఈ సమాజంలో ఇటువంటి చర్యలు సమాజ మనుగడకే ప్రమాదం ఇలాంటి ఘటనలు పేట నియోజకవర్గంలో జరగడం తీవ్ర విచారకరం నేను ఇక్కడకు రాజకీయాలు చేయడానికి రాలేదు దోషులు ఎవరైనా పార్టీలకతీతంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా విగ్రహాలను ధ్వంసం చేసిన ఘటన ను తీవ్రంగా ఖండిస్తూ మీడియాతో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు , మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మద్దిరాల మ్యాని ఈ సంఘటన స్థలాన్ని పరిశీలించిన వారిలో షేక్ కరీముల్లా యడ్లపాడు మండలం అధ్యక్షులు ముద్దన నాగేశ్వరరావు , ఇనగంటి జగదీష్ ,కొండ వీరయ్య , యాంటోని మాస్టర్ , కామినేని సాయి గారు గ్రామ అధ్యక్షులు రామారావు , సుబ్బారావు ,పిల్లి కోటి ,బొంత వేణు ,సతీష్ ,షాలేంగారు పలువురు గ్రామ ఎస్సీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వివాహ వార్షికోత్సవ సందర్భంగా 150 లీటర్ల మజ్జిగ పంపిణీ



కారంపూడి...మే16..ప్రజాపాలన.. ప్రతినిధి... పట్టణము గాంధీ బొమ్మ సెంటర్ వాసవి సేవాదళ్ చలీవేద్రం వద్ద జక్క ఆంజనేయులు ధర్మపత్ని శ్రీదేవి 25 వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా 150 లిటర్స్ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు వారు మాట్లాడుతూ వాసవిసేవాదళ్ మహిళా విభాగ్ కమిటీ లో ఉపాధ్యక్షురాలుగా నేను పదవిలో ఉన్నందున వేసవిలో మజ్జిగ పంపిణీ చేయటం మంచి కార్యక్రమమని జక్క శ్రీదేవి తెలిపారు ఈ సేవ కార్యక్రమంలో మాడిశెట్టి. పుష్పలత, మద్దు .హైమావతి, మండవ. మల్లేశ్వరి.వెచ్చ రాజేశ్వరి ,గొంట్ల సూర్యలక్ష్మి ,కరాలపాటే లీల, బళ్లారి. పార్వతి, ఆతుకూరి. అంజలి, కజ్జం.రామలక్ష్మి, గుండా. పద్మావతి, చింతా. విజయలక్ష్మి, పోలూరి రాజ్యలక్ష్మి, సూరే. స్వాతి జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షుడు బవిరిశెట్టి .రామారావు తదితరులు పాల్గొన్నారు.

## టి ఏ సి ఎస్ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



కంచికచర్ల రూరల్ పేరకలపాడు మే 16 ప్రజా పాలన ప్రతినిధి: గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన రావు ,కేడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావుశంకుస్థాపన చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు మా ట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతి గ్రామంలో శాశ్వత గ్రామ సచివాలయ భవనాలు ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలు రైతు భరోసా కేంద్రాల భవనాలు ,ప్రాథమిక వ్యవసాయ స హకార సంఘం భవనాలను పూర్తిస్థాయిలో నిర్మాణం చేసి ప్రజలకు ,రైతులకు ఉపయోగపడే విధంగా పూర్తి స్థాయి సిబ్బందితో అందుబాటులోకి తెస్తున్నారని వీటి వలన ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు ,ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పి ఎసిఎస్ అధ్యక్షులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఊర చెరువును సుందరంగా తీర్చిదిద్దుతాం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మే 16 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని స్థానిక ఊర చెరువును ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢి ల్లీ రావుతో కలిసి పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్ర భుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కలెక్టర్ కి వివరిస్తూ పట్టణ ఊర చెరువును సుందరంగా అభివృద్ధి చేసి పర్యాటక ప్రదేశంగా మార్చేందుకు గతంలో ప్రక్కన ఉన్న తెలం గాణ రాష్ట్రం ఖమ్మం పట్టణంలోని లంకరం ట్యాంక్ బండ్ ను కూడా పరిశీలించి వచ్చామని,అదేవిధంగా ఈ చెరువును అభివృద్ధి చేయాలని, ప్రత్యేక శ్రద్ధ చూ పడం జరిగిందని, దాని కి మీవంతు సహయకరాలు కూడా అందివ్వాలని కలెక్టర్ ని కోరారు.ఈ కార్య క్ర మంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వర రా వు,మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చై ర్మన్ తుమ్మల ప్రభాకర్, తాసిల్దార్ వైకుంఠ రావు, త ది తరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి పేరంటాలమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాల్లో ఎమ్మెల్యేమొండితోక జగన్ మోహన్ రావు,ఎమ్మెల్సీ అరుణ్ కుమార్



నందిగామ మే 16 ప్రజా పాలన ప్రతినిధి: మండల ప రిధిలో లింగాలపాడు గ్రామంలో గ్రామ దేవత శ్రీ లక్ష్మీ పేరంటాలు అమ్మవారి తిరుణాల మహోత్సవాలు ఘ నంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు ఎ మ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు , అనం తరం అమ్మవారి ఊరేగింపును ఘనంగా నిర్వహించా రు ,ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పారు ప ల్లి హరిబాబు మరియు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పా ర్టీ నాయకులు పాల్గొన్నారు

## స్పందన కార్యక్రమం లో మునిసిపల్ కమిషనర్ జయరామ్



నందిగామ మే 16 ప్రజా పాలన ప్రతినిధి ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో భా గంగా ఈసోమవారం 8వ వార్డు సచివాలయంలో క మిషనర్ జయరామ్ స్పందన కార్యక్రమంలో పాల్గొ న్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వ చ్చినటువంటి అర్జీలను స్వీకరించి వాటికి పరిష్కారా లు తక్షణమే ఉండేలా చూడమని అధికారులను ఆదే శించారు సమస్యలను ఉత్పన్నం అవ్వకుండాలని ప రిష్కారం కనుగొనాలని ఆయన అన్నారు ఈ కార్యక్ర మంలో సచివాలయ ఉద్యోగులు అధికారులు తది తరులు పాల్గొన్నారు

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు ఫూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-

13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-

14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-

15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 17, మే 2022


## అవును... కొనసాగిస్తే ద్రోహమే!

శతాబ్దిన్నర క్రితం నాటి వలస పాలకుల చట్టమది. ఇవాళ అన్ని రకాలుగా కాలం చెల్లిన శాసనమది. అయినా సరే ఏలినవారి చేతిలో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టే బలమైన ఆయుధంగా మిగిలింది. నిరసన తెలిపే రైతుల మొదలు విమర్శించే విలేఖరుల దాకా ప్రతి ఒక్కరినీ పాలకుల దృష్టిలో రాజద్రోహుల్ని చేసింది. ప్రభుత్వ సమీక్ష సాగే వరకు ఆ చట్టం అమలును నిలిపి వేయాలంటూ దేశ సర్వోన్నత న్యాయస్థానం బుధవారమిచ్చిన ఆదేశం చరిత్రాత్మకమైనది. వేధింపులకూ, రాజకీయ కక్ష సాధింపులకూ సాధనంగా మారిన భారత శిక్షాస్మృతి (ఐపీసీ)లోని 'సెక్షన్ 124ఎ'ను సవాలు చేస్తూ దాఖలైన అభ్యర్థనలపై ప్రజాస్వామ్యవాదులకు ఈ తీపి కబురు వచ్చింది. ఈ ఒక్క మాటతో చట్టాల దుర్వినియోగం సంపూర్ణంగా మారకపోయినా, కనీసం ఒక ముందడుగు. ఇప్పుడిక కేంద్ర ప్రభుత్వ సమీక్ష ప్రక్రియ కోసం వేచిచూడాలి. ఒక చట్టంగా ఏదీ చెడ్డది కాకపోవచ్చు. కానీ, దుర్వినియోగంతోనే సమస్యంతా! రాజద్రోహ చట్టంలోనూ అదే జరిగింది. ఆ చట్టాన్ని సమర్థిస్తూ వచ్చి, వారం తిరగకుండానే సరైన వేదికపై చట్టాన్ని సమీక్షిస్తామని మాట మార్చే ఏలికలు ఉన్నప్పుడు న్యాయవ్యవస్థల చొరవే సామాన్యులకు శ్రీరామరక్ష. రాజద్రోహ చట్టం కింద 2014 -19 మధ్య అయిదేళ్ళ కాలంలో దేశంలో మొత్తం 326 కేసులు దాఖలయ్యాయని హోమ్ శాఖే చెబుతోంది. వాటిలో అత్యధికంగా 54 కేసులు అస్సామ్ లోవే. అయితే, నమోదైన ఆ కేసుల్లో సగాని కన్నా తక్కువగా కేవలం 141 కేసుల్లోనే ఛార్జిషీట్లు ఫైలయ్యాయి. తీరా ఆరుగురంటే ఆరుగురే దోషులుగా తేలారట. దీన్నిబట్టి పెడుతున్న కేసులకూ, దోషులకూ పొంతన లేదన్న మాట. ఇప్పటికీ ఏటా 90 శాతానికి పైగా కేసులు పెండింగ్‌లోనే. చరిత్ర చూస్తే, ఐపీసీ ముసాయిదాను రూపొందిస్తున్నప్పుడే బ్రిటిష్ రాజకీయవేత్త మెకాలే రాజద్రోహ చట్టాన్ని అందులో చేర్చారు. అయితే, 1860లో అమలులోకి వచ్చిన శిక్షాస్మృతిలో పొర పాటున ఈ చట్టాన్ని చేర్చలేదు. తర్వాత 1890లో ప్రత్యేక చట్టం 17 ద్వారా ఐపీసీలో 124ఎ సెక్షన్ కింద నేరంగా రాజద్రోహాన్ని చేర్చారు. అప్పట్లో ద్వీపాంతరవాస శిక్ష విధించేవారు. అటుపైన 1955లో ఆ శిక్షను జీవితఖైదుగా మార్చారు. భారత స్వాతంత్ర్యోద్యమ కాలంలో రాజకీయ అసమ్మతిని సహించలేని బ్రిటిష్ పాలకులు తిలక్, అనీబిసెంట్, మౌలానా ఆజాద్, మహాత్మా గాంధీ లాంటి స్వాతంత్ర్య సమరయోధులపై ఈ శాసనాన్నే ప్రయోగించిన తీరు ఓ పెద్ద కథ. స్వాతంత్ర్యం వచ్చాక రెండు హైకోర్టులు ఐపీసీ 'సెక్షన్ 124ఎ'ను రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించాయి. కానీ, 1962 నాటి ప్రసిద్ధ కేదార్‌నాథ్ కేసులో అయిదుగురు జడ్జీల సుప్రీం కోర్ట్ ధర్మాసనం ఆ హైకోర్టు తీర్పుల్ని కొట్టేసి, ఆ సెక్షన్ రాజ్యాంగబద్ధమైనదేనని పేర్కొంది. హింసకు ప్రేరేపించనంత వరకు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించినా సరే అది రాజద్రోహం కాదంటూ మార్గదర్శకాలు ఇచ్చింది. కానీ, ఆ తర్వాతా గత 60 ఏళ్ళలో విచ్చలవిడిగా చట్టాన్ని దుర్వినియోగం చేస్తూనే ఉండడం సిగ్గుచేటు. ఒక్క 2019లోనే రాజద్రోహం కేసులు 25 శాతం, అరెస్టులు 41 శాతం పెరిగాయి. అలా ఉద్యమ నేతలు హార్దిక్ పటేల్, కన్నయ్య కుమార్, పర్యావరణ ఉద్యమకారిణి దిశా రవి, బీమా కొరేగావ్ కేసు నిందితుల మొదలు తాజా మహారాష్ట్ర ఎంపీ నవనీత్ రాణా – ఆమె భర్త దాకా పలువురు ఇప్పుడు రాజద్రోహులు. ప్రత్యర్థుల నోరు నొక్కడానికి కేంద్రం నుంచి రాష్ట్రాల దాకా ఈ చట్టాన్ని వాటంగా చేసుకున్నాయని విమర్శలు వస్తున్నది అందుకే. 1950ల నుంచి నేటి దాకా పార్టీలకు అతీతంగా ఈ పాపంలో అందరిదీ భాగం ఉంది. భారత లా కమిషన్, సుప్రీం కోర్ట్ ఈ పరిస్థితిని ఎప్పుడో గుర్తించాయి. చట్టాన్ని రద్దు చేయడమే సబబన్నాయి. దేశ సమైక్యత, సమగ్రతకు పాకిస్తాన్, చైనా సహా అనేక ప్రమాదాలు పొరుగునే పొంచి ఉన్నవేళ, తీవ్రవాదాన్నీ, అసాంఘిక శక్తుల్నీ అణచివేయడానికి కఠిన చట్టాలు అవసరమే. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడారనో, మరొకటనో భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఆ చట్టాలను దుర్వినియోగం చేయడంతోనే చిక్కు. ప్రాథమిక హక్కులైన వాక్, భావప్రకటన స్వాతంత్ర్యాలకు మినహాయింపుగా రాజద్రోహాన్ని పెట్టాలనే చర్చ రాజ్యాంగ రచన రోజుల్లోనే వచ్చింది. భారత రాజ్యాంగ పరిషత్‌లోని పలువురు సభ్యులు దానితో విభేదించి, ఆ మాటను చేర్చనివ్వక స్వేచ్ఛను కాపాడారు. అయితే, ఇవాళ చట్టమంటూ ఉన్నాక అరుదుగానో, తరచుగానో దుర్వినియోగం కాక తప్పని దుఃస్థితిలో పడ్డాం. అందువల్లే రాజద్రోహ చట్టాన్ని రద్దు చేయాలనే వాదనలో బలం ఉంది. సమీక్షిస్తామనడం మంచిదే కానీ, దానికి ఏళ్ళూపూళ్ళూ కాలయాపన చేస్తేనే కష్టం. కొత్త పేరు, కొత్త రూపంలో పాత చట్టం తెస్తే, కథ మళ్ళీ మొదటికొస్తుంది. ఇప్పటికే లా కమిషన్ సిఫార్సుల ఆధారంగా పార్లమెంట్ సాక్షిగా రాజద్రోహ చట్టాన్ని రద్దు చేయడం విజ్ఞత. ఇంకా చెప్పాలంటే, విమర్శకులను వేధించడానికి సాధనాలవుతున్న 'ఉపా' లాంటి అనేక స్వాతంత్ర్యానంతర కర్కశ చట్టాలపైనా ఆ ఉదార సమీక్ష నిర్వహిస్తే ప్రజాస్వామ్యానికి మంచిది. మారిన కాలానికి తగ్గట్టుగా శిక్షాస్మృతిని పూర్తిగా ప్రక్షాళన చేసి, కొత్త స్మృతిని పార్లమెంట్ ఆమోదంతో తేవాలని నిపుణుల మాట. ఎనిమిదేళ్ళలో 1500కి పైగా పాత చట్టాలను రద్దు చేశామని జబ్బలు చరుస్తున్న పాలకులు ఇంతటి విప్లవానికి మానసికంగా సిద్ధంగా ఉన్నారా? ఎంతసేపటికీ అప్పటి ప్రభుత్వాలు ఏమీ చేయలేదనే కన్నా, ఇప్పుడు తాము చేసిచూపడంలోనే చిత్తశుద్ధి ఉంది. ఇప్పటికే అమృత కాలం గడిచిపోయింది.

## అభివృద్ధి పేరుతో భూ వ్యాపారమా?



'కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ' (కుడా) వరంగల్ నగర శివారును ఆనుకొని ఉన్న గ్రామాల్లోని రైతుల భూముల్లో గత మూడేళ్ల నుంచీ రహస్య సర్వే చేస్తోంది. మొదట్లోనే స్థానిక రైతాంగం 'మా భూముల్లో మా అనుమతి లేకుండా సర్వే చేయడం ఏమిటి?' అని అడ్డుకున్నారు. అడ్డుకున్న రైతులపై పోలీసులు కేసులు కూడా నమోదు చేశారు. 'కుడా' ప్రయత్నాలను ఆదిలోనే రైతులు అడ్డుకోవ డంతో ఒక అడుగు వెనక్కి వేసి సర్వేను ఆపుతున్నాం అని అధికారులు ప్రకటించారు. వరంగల్ చుట్టూరా అవుటర్ రింగురోడ్డును ఆనుకొని పచ్చని పంట భూములు ఉన్నాయి. అక్కడి నుంచే కొత్తిమీర, పుదీనా, వంకాయ ఇతర కూర గాయలు ఉదయం 3 గంటలకే వరంగల్ మార్కెట్‌కు చేరుకుంటాయి. హన్మకొండ, వరంగల్ సిటీ ప్రజలకు 90 శాతం కూరగాయలు సిటీ శివారు గ్రామాల రైతులు తీసుకొచ్చేటివే. కూరగాయలు, మార్కెట్ వ్యాపారంపై చిన్న, సన్నకారు పేద రైతులు వేలాదిగా ఆధారపడి ఉన్నారు. 'కుడా' అవుటర్ రింగ్‌రోడ్డును ఆనుకొని ఉన్న 27 గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ కోసం 21,510 ఎకరాల భూమిని సేకరించాలని సర్వే చేసింది. ఆ తర్వాత సర్వే నంబర్లతో సహా జీవో నం. 80(ఎ) విడుదలయింది. 27 గ్రామాల్లో 2 గ్రామాల రైతుల అభిప్రాయ సేకరణ జరగలేదు. ముందుగా అసైన్డ్ భూముల సర్వే చేశారు. ఇవి పడావ్ భూములు కావు. దశాబ్దాల కాలం నుండి రైతుల వద్ద సాగులో ఉన్న భూములే. తర్వాత రైతుల పట్టా భూముల్లో సర్వే చేశారు. మొత్తంగా తమ ప్రాజెక్ట్‌కు కావాల్సిన భూమి మొత్తాన్ని సేకరించారు. 27 గ్రామాల్లోని 21,510 ఎకరాల భూమిని ప్లాట్లుగా విభజించి వ్యాపారం చేయబోతున్నారు. అందులో నుండి భూమి ఇచ్చిన రైతుకు 1200–1400 గజాల భూమిని ప్లాట్ల రూపంలో ఇస్తారు. వ్యవ సాయ భూమి ప్లాట్ల రూపంలోకి మారడం వల్ల... భూమి రేటు రెట్టింపు అవుతుంది. కాబట్టి మొత్తం 1400 గజాల్లో రైతుకు లాభం కోట్లల్లో వస్తుందని అధికారులు లెక్కలు చెబుతున్నారు. అంటే వేలాది ఎకరాల పంట భూముల్ని భారీగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి ప్రభుత్వం పూనుకున్నదన్న మాట! మొన్న వరంగల్, పరకాల మీటింగ్‌లలో మంత్రి కేటీఆర్ ఇదే విషయాన్ని ప్రకటించారు. రైతుల భూమిని రైతుల అనుమతి లేకుండా గుంజు కొని ప్రభుత్వమే రియల్ భూవ్యాపారం అధికారికంగా చేస్తుందనేది ఇందువల్ల రూఢి అయింది. ల్యాండ్ పూలింగ్‌పై ప్రజలు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ముందుగా ఈ సందేహాలను తీర్చే బాధ్యత ప్రభుత్వానిదే. ల్యాండ్ పూలింగ్‌కు భూమి ఇచ్చిన రైతు భవిష్యత్ ఏమిటి? భూమిపై ఆధారపడి పంటలు పండిస్తూ బ్రతికే రైతును ప్రభుత్వమే భూమి లేని వాడిగా చేస్తోంది. కూలీగా మార్చివేస్తోంది. 21,510 ఎకరాలను ప్లాట్లుగా మార్చి పెద్ద ఎత్తున ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి... వచ్చిన ఆదాయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశం అని స్పష్టమయింది.

భూ వ్యాపారమే లక్ష్యంగా పెట్టుకొని వరంగల్ నగర అభివృద్ధి అంటే ఎలా? వరంగల్ చుట్టూ ఎత్తయిన భవనాల నిర్మాణం జరిగేతేనే అభివృద్ధా? ఇందులో బడా కార్పొరేట్ సంస్థల ప్రయోజనం దాగి ఉంది. స్థానిక అధికార పార్టీ నేతల కనుసన్నల్లో ల్యాండ్ పూలింగ్ వేగవంతం అవుతోంది. రైతుల ఆందోళనల ఫలితంగా 'కుడా' చైర్మన్ ల్యాండ్ పూలింగ్‌ను నిలిపి వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటనలో కూడా స్పష్టత లేదు. ల్యాండ్ పూలింగ్ కోసం తెచ్చిన జీఓను వెంటనే రద్దు చేయాలి. రైతాంగానికి ప్రజలందరూ అండగా నిలబడాలి.

## చరిత్ర వింతల్లో ఇదొకటి!



ఫిలిప్పీన్స్ అధ్యక్షుడిగా 'బాంగ్‌బాంగ్' మార్కోస్ ఎన్నికవడం మామూలుగానైతే పెద్ద విశేషం కాదు. కానీ ఆయన ఆ దేశపు నియంత, అత్యంత క్రూరమైన పాలకుడిగా పేరుమోసిన ఫెర్డినాండ్ మార్కోస్ కుమారుడు కావడం వల్ల అది పెద్ద విశేషం అయికూర్చుంది. మూడున్నర దశాబ్దాల క్రితం ఫిలిప్పీన్స్ ప్రజలను ఎన్నో రకాలుగా హింసించి, వేలాది మందిని జైళ్లలో పెట్టి, అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన ఫెర్డినాండ్ మార్కోస్ చివరకు ఎంతో సంపదతో దేశం వదిలి పారిపోయారు. సహజంగానే మార్కోస్ కుటుంబం పట్ల ఫిలిప్పీన్స్ ప్రజల్లో ద్వేషం, అనంగీకారం ఉంటుంది. కానీ మళ్లీ ఇన్నేళ్ల తర్వాత ఆయన కుమారుడు అధ్యక్షుడిగా గెలవడం అనేది దిగ్భ్రమ కలిగించే వాస్తవం. ఏడాది క్రితం వరకూ మార్కోస్ పునఃపాలన ఊహించలేనిదీ, బహుశా ఊహకే అందనిదీ! అయితే 'బాంగ్‌బాంగ్' అనే ముద్దుపేరుతో ప్రసిద్ధులైన జూనియర్ మార్కోస్ దాదాపుగా అసాధ్యం అనుకున్న దానిని కళ్లెదుట సాక్షాత్కరింపజేశారు. ఆయన రాజకీయంగా ప్రజలకు ప్రియమైనవాడు కావడం అనేది ఒక ప్రత్యేకమైన అధ్యయనాంశం. ముప్ఫై ఆరేళ్లన్నది సుదీర్ఘమైన కాలం అని నాకు తెలుసు. ఫిలిప్పీన్స్ ప్రస్తుత జనాభాలో 70 శాతం మంది ప్రజలు 1986లో పుట్టే ఉండరు. ఆ ఏడాదికి ముందరి వరకు ఫిలిప్పీన్స్‌కి రెండు దశాబ్దాల పాటు అధ్యక్షుడిగా ఉన్న ఫెర్డినాండ్ మార్కోస్ అవినీతికీ, దోపిడీకీ, క్రూర త్వానికీ పేరు మోసిన పాలక నియంత. తన హయాంలోని ఇరవై ఏళ్లలో 14 ఏళ్లు సైనిక పాలనతోనే దేశాన్ని దడ పుట్టించేలా నడిపించాడు. ఇంత సుదీర్ఘకాలం తర్వాతే అయినప్పటికీ మళ్లీ ఇప్పుడు ఆ తండ్రి కుమారుడే భారీ మెజారిటీతో ఫిలిప్పీన్స్ ఎన్నికల్లో విజయం సాధించి, ఆ ద్వీప సమూహానికి కొత్త అధ్యక్షుడవడం చూసి నేను ఒక గొప్ప దిగ్భ్రమతో నిర్ఘాంతపోతున్నాను. చరిత్ర వింతల్లో ఇదొకటి అనుకోవాలి. ఏడాది క్రితం వరకూ మార్కోస్ పునఃపాలన ఊహించ లేనిదీ, బహుశా ఊహకే అందనిదీ. అయితే 'బాంగ్‌బాంగ్' అనే ముద్దు పేరుతో ప్రసిద్ధులైన జూనియర్ మార్కోస్ దాదాపుగా అసాధ్యం అనుకున్న దానిని కళ్లెదుట సాక్షాత్కరింపజేశారు. మొదట నేను 1986కి తిరిగి వెళ్లి, అక్కడి నుంచి ముందు కొస్తాను. నాలుగోసారి పదవిలో కొనసాగేందుకు మార్కోస్, అతడి ప్రత్యర్థిగా బరిలోకి దిగిన కొరజాన్ అక్వినో ఒకరితో ఒకరు తలపడుతున్న అధ్యక్ష ఎన్నికల సమయం అది. కొరజాన్ ప్రియనామం 'కోరీ'. అప్పటికి మూడేళ్ల క్రితం కోరీ భర్త బెనిగ్నో... మార్కోస్‌ను ఎదుర్కొనేందుకు ప్రవాసం నుంచి ఫిలిప్పీన్స్‌లో దిగీ దిగగానే మనీలా విమానాశ్రయంలో రన్‌వే మీదే హత్యకు గురయ్యారు. భర్త వదిలిపెట్టి వెళ్లిన సవాలును కోరీ స్వీకరించి ఎన్నికల్లో నిలబడ్డారు. కోరీకి ప్రజాదరణ ఉన్నప్పటికీ భారీగా రిగ్గింగ్ జరిగి, మార్కోస్‌కు అనుకూలంగా మోసపూరితమైన ఫలితాలు వచ్చాయి. కొన్ని గంటల్లోనే ఫిలిప్పీన్స్ బద్దలైంది. మార్కోస్‌కు వ్యతిరేకంగా లక్షలాది మంది వీధుల్లోకి వచ్చారు. 'కార్డినల్ సిన్'గా ప్రసిద్ధులైన జైమ్ సిన్ ఆ ప్రజా నిరసనలకు నాయకత్వం వహించారు. మార్కోస్ రక్షణ మంత్రి, సైన్యాధినేత కూడా మార్కోస్‌ని విడిచి పెట్టారు. నాటి ప్రజా విప్లవం 'పీపుల్స్ పవర్'గా గుర్తింపు పొందింది. ఉరుములా ఉరిమి, పిడుగులా దేశాన్ని దద్దరిల్లించిన తిరుగుబాటు అది. ఫిలిప్పీన్స్‌లో ఏం జరగబోతున్నదోనని ప్రపంచం మూడు రోజుల పాటు ఊపిరి తీసుకోవడం కూడా మాని ఆతురుతతో ఎదురు చూస్తూ ఉండిపోయింది. ఫిబ్రవరి 26న మార్కోస్ దేశం విడిచి, హవాయి పారిపోయి అక్కడ తల దాచుకున్నారు. ఆ కుటుంబం హవాయికి ఏవేం తీసుకెళ్లిందో, ఫిలిప్పీన్స్‌లో ఏవేం వదిలి వెళ్లిందో చూడండి. 22 చెక్క పెట్టెలు, 12 సూట్‌కేసులు, లెక్కలేనన్ని భోషాణాలతో వారు హవాయి వెళ్లినట్లు 23 పేజీల యు.ఎస్. కస్టమ్స్ రికార్డుల్లో నమోదై ఉంది. దుస్తులతో నిండిన 67 అరలు, 413 రకాల బంగారు ఆభరణాలు, అమూల్యమైన రాళ్లను పొదిగిన 70 జతల చెవి దద్దులు ఆ పెట్టెల్లో ఉన్నాయి. ఇంకా.. 'మా 24వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా నా భర్తకు..' అని రాసి ఉన్న 24 బంగారు ఇటుకలు, 717 మిలియన్ డాలర్ల నగదు, ప్యాంపర్స్ డైపర్ ప్యాకెట్‌లలో దాచిన 4 మిలియన్ల డాలర్ల విలువైన రత్నాలు, 65 సీకో, కార్టియర్ వాచీలుబీ యు.ఎస్., స్విట్జర్లాండ్, కేమాన్ దీవులలోని బ్యాంకు ఖాతాలలో జమ చేసిన 124 మిలియన్ డాలర్ల నగదు తాలూకు రసీదులు ఉన్నాయి. ఇక వదిలేసి వెళ్లినవి... భార్య ఇమెల్డా మార్కోస్‌కు చెందిన 3,000 జతల బూట్లు, మింక్ జంతువు చర్మంతో అల్లిన 15 ఖరీదైన కోట్లు, అత్యాధునికమైన 508 గౌన్లు.. ఒక్కసారైనా తీసి వాడని ఇవన్నీ కూడా మలాకాన్యాంగ్ ప్యాలెస్‌లో 'బెర్గ్‌డోర్ఫ్ గుడ్‌మ్యాన్' డిపార్ట్‌మెంట్ స్టోర్ లేబుళ్లతో సహా ఉండిపోయాయి. 1965 నుండి 1986 వరకు మార్కోస్ అధ్యక్షుడిగా ఉన్న 20 ఏళ్ల కాలంలో 70,000 మంది జైలు పాలయ్యారనీ, 34,000 మంది చిత్రహింసలకు గురయ్యారనీ, 3,240 మంది హతులయ్యారనీ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పేర్కొంది. ఫిలిప్పీన్స్‌లోని పరిశోధనాత్మక వార్తాపత్రిక 'బులాత్లాట్' వార్తాపత్రిక 1,20,000 మందిని నిర్బంధించారని పేర్కొంది. మార్కోస్ 1989లో మరణించారు. ఇమెల్డా (92) ప్రస్తుతం జీవించి ఉన్నారు. మొత్తం 10 బిలియన్ డాలర్ల అక్రమ సంపాదనకు సంబంధించిన పలు నేరారోపణలు ఆమెపై ఉన్నాయని బి.బి.సి. నివేదించింది. మార్కోస్ వెనుక ఇంత చరిత్ర ఉన్నప్పుడు 1980లు, 90ల కాలంలో ఆయనపై, ఆయన కుటుంబంపై ఫిలిప్పీన్స్ ప్రజల్లో ద్వేషం, అనంగీకారం ఉండటంలో ఆశ్చర్యం ఏముంది? అయితే ఈ రోజున ఆయన పేరున్న ఆయన తనయుడు రాజకీయంగా ప్రజలకు ప్రియమైనవాడు అయ్యారు. అదెలా జరిగింది? చాలామంది అడిగే ప్రశ్న, చాలాకాలంగా చర్చనీయాంశమైన ప్రశ్న. ఇందుకు నేను... తొందరపాటు, సంకోచం, అసంపూర్ణతలతో కూడిన మూడు సమాధానాలను సూచిస్తాను. మొదటిది – మార్కోస్ దశాబ్దాల నిరంకుశత్వ పాలనలో సైతం ఆయనకు వెన్నుగా ఉన్న ఇలోకోస్ నార్టే ప్రావిన్సు నేటికీ ఆ కుటుంబానికి పెట్టని కోటలా ఉంది. కాబట్టి ఆయన తనయుడు బాంగ్‌బాంగ్ మార్కోస్‌కు కూడా ఆ ప్రావిన్స్ ఎల్లప్పుడూ ఒక స్థావరంలా ఉంటుంది. అక్కడి నుంచి పని మొదలుపెట్టడం ఆయనకు సులభమైంది. రెండవది.. సోషల్ మీడియా, పూర్తి తప్పుడు సమాచారం గతాన్ని అక్షరాలా రూపు మాపేశాయి. 'స్టాటిస్టా' సర్వే ప్రకారం రోజూ కేవలం రెండు గంటలు మాత్రమే సోషల్ నెట్‌వర్క్‌లో ఉంటున్న బ్రిటన్ ప్రజానీకంతో పోలిస్తే ఫిలిప్పీన్ ప్రజలు అంతకు రెండింతలుగా నాలుగు గంటల పాటు సోషల్ మీడియాలోనే గడుపుతున్నారు. తత్ఫలితంగా మార్కోస్ నిరంకుశత్వం, దౌర్జన్యం, అవినీతి – అన్నీ నకిలీ కథనాలుగా పరి గణన పొందడానికి వీలైంది. అంతేనా, ఆయన నియంతృత్వానికి 'స్వర్ణయుగం' అనే పేరు కూడా సోషల్ మీడియాలో వచ్చేసింది. ఈ పునర్లిఖిత చరిత్రలో మార్కోస్ క్రూరపాలన వర్ణమయమైన ఆకర్షణగా కూడా మారింది. మూడవది – బాంగ్‌బాంగ్‌తో ఈ ఎన్నికల్లో కలిసి ఉపాధ్య క్షురాలిగా పోటీచేసిన అభ్యర్థి.. గద్దె దిగి వెళుతున్న అధ్యక్షుడు డ్యూటర్టే కుమార్తె సారా డ్యూటెర్టే కార్పియో. ఆమె వెనుక ఆమె తండ్రి ప్రజాదరణ ఉంది. అంటే పారంపర్యం పనిచేస్తోందని! ఇండియాతో ఫిలిప్పీన్స్‌కి ఏమైనా కాస్త పోలికను వెదకితే అది.. 1977–1979 మధ్యకాలంలో ఇందిరాగాంధీ ఉత్థాన పతనాల దశ కావచ్చు. బ్రిటన్ లోనూ ఇలాంటిదే జరిగింది. అయితే ఇందుకు విరుద్ధంగా జరిగింది. రెండవ ప్రపంచ యుద్ధంలో బ్రిటన్ గెలిచిన తర్వాత జరిగిన ఎన్నికల్లో చర్చిల్ ఓడిపోయారు. కానీ మార్కోస్ వీరోచిత, విస్మయగాథ ప్రత్యేకమైనది. దీన్నుంచి మనం గ్రహించగలిగింది ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీని పక్కన పెట్టేయడానికి వీల్లేదని! చెప్పలేం.. మరొక గాంధీ ప్రధాని అవొచ్చు. శ్రీలంకలో రాజపక్సేలు ఎప్పటికైనా మళ్లీ పుంజుకోవచ్చు!

## 56 కార్పొరేషన్లకు ప్రభుత్వం నిధులు వెంటనే విడుదల చేయాలి: వీరంకి వీరాస్వామి



నందిగామ మే 16 ప్రజాపాలన ప్రతినిధి: మండల తె లుగుదేశం పార్టీ ప్రసిడెంట్ వీరాస్వామి పత్రికాము ఖంగా మాట్లాడుతూఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన బి.సి కులా ల 56 కార్పొరేషన్లకు నిధులు వెంటనే విడుదల చే యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ 56 కార్పొ రేషన్ చైర్మన్ లకి విధులేంటి,విధానాలేంటో ఇంతవ రకు తెలియదనీ, ఇంతవరకు ఈ 56 కార్పొరేషన్లకు ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయకుండ వీరు ఏ విధంగా పరిపాలిస్తారన్నారు. జనాభా తెలియ నప్పుడు ఒకొక్క కులం లో ఎంత జనాభా ఉందో తె లిస్తే ,ఆ జనాభా నిష్పత్తి ప్రకారం ఏదైనా నిధులు వి డుదల చేస్తే ,అక్కడ ఉన్న కులాలకు న్యాయం జరు గుతుందనీ వీరంకి వీరాస్వామి పేర్కొన్నారుకానీ ఇం తవరకూ జనాభా లెక్కను కూడా తేల్చలేదన్నారుఇ ప్పటికైన బీసీల యొక్క జనభాని లెక్కించి బీసీల జ నాభా నిష్పత్తి ప్రకారం కులాలు ఎన్ని ఉన్నాయి, ఆ కులాల జనాభా నిష్పత్తి ప్రకారం 56,కార్పొరేషనలకు నిధులు విడుదల చేయలని రాష్ట్ర ప్రభుత్వన్నీ డి మాండ్ చేశారు.

## శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకొన్న మాలేపాటి



కావలి మే 16ప్రజాపాలన ప్రతినిధి:: టీడీపీ యువ నేత పొన్నగంటి రవీంద్రనాథ్ ఆహ్వానం మేరకు సోమవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహెూత్సవం కార్యక్రమానికి కావలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హాజరై స్వామి వారిని దర్శించుకొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అర్చకస్వామి అందచేయగా స్వీకరించారు. కొత్తపల్లి గ్రామంలోని తెదేపా నాయకులు, గ్రామవాసులతో ముచ్చటించారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేయాలని నాయకులకు, కార్యకర్తలకు ఆయన సూచించారు. ఆయన వెంట రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ ,బూచి రవి తదితరులు ఉన్నారు.

## మచిలీపట్నం మండల తెలుగు మహిళా, టి.ఎన్.టి.యు.సి. నూతన కమిటీలను ప్రకటించిన మాజీమంత్రి, పొలిట్‌బ్యూరోసభ్యులు కొల్లురవీంద్ర



మచిలీపట్నం మే 16 ప్రజాపాలన :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఈరోజు మచిలీపట్నం మండల తెలుగుమహిళా, టి.ఎన్.టి.యు.సి.. నూతన కమిటీలను నియమించడం జరిగింది. మచిలీపట్నం మండల తెలుగు మహిళా కమిటీ అధ్యక్షురాలిగా గోపిశెట్టి హరుణ కుమారి, కార్యదర్శిగా మండపాటి లలితా.మచిలీపట్నం మండల తెలుగునాడు ట్రేడ్ యూనియన్ (టి.ఎన్.టి.యు.సి) కమిటీ అధ్యక్షుడిగా కేశన అంకినీడు, కార్యదర్శిగా వన్నెం రెడ్డి బాబు రావు లనునియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు కుంచె దుర్గాప్రసాద్ నాని, పార్టీ సీనియర్ నాయకులు వన్నెం పాండు రంగారావు, మెండు భానుమూర్తి, సర్పంచ్ గట్టె సుశీలమణి, నియోజకవర్గ టి.యన్.టి.యు.సి అధ్యక్షులు చిన్నం శివ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.లి

## ఆర్థిక సాయం అందించిన భవన నిర్మాణ కార్మిక సంఘం



కావలి మే 16ప్రజాపాలన ప్రతినిధి: .. వెన్నుపూస ఆపరేషన్ తో ఆరోగ్యము దెబ్బ తిన్న భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు మార్తాటి శ్రీరాములుకి కావలి భవన నిర్మాణ కార్మిక సంఘం అండగా నిలిచి, 25 వేల ఆర్థిక సాయం అందించింది. వెంగళరావు నగర్ లోని ఆయన నివాసానికి సంఘం అధ్యక్షుడు ముదతల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, జలదంకి కొండయ్య,నరహరి హరిబాబు,ఉద్దంటి శ్రీనివాసులు,మర్రిపూడి శ్రీ హరి, ఏచూరి మాల్యాద్రి,తూపిలి వెంకటేశ్వర్లు,ఆదెయ్య తదితరులు వెళ్లి.. ధైర్యం చెప్పి...తమ వంతు గా పాతిక వేలు అందించారు.

## డెమోక్రాటిక్ పిఎటియు ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి స్పాట్ వాల్యుయేషన్ ఉపాధ్యాయులకు మజ్జిగ పంపిణీ



మచిలీపట్నం మే 16 ప్రజాపాలన ప్రతినిధి : ఎస్ ఎస్ సి స్పాట్ వ్యాల్యూషన్ లో పాల్గొన్న ఉపాధ్యాయుల సౌకర్యార్థం పి ఐ టి యు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. మండు వేసవిలో ఊధ్యాయులు విధులు నిర్వహిస్తూ ఎంతో శ్రమిస్తున్నారని వారికి మజ్జిగను అందజేయడం మంచి పరిణామం అని ఎమ్మెల్సీ కల్పలత అన్నారు. ఈ కార్యక్రమంలో డిపి టి యు రాష్ట్ర అధ్యక్షుడు డి శ్రీను, ఉపాధ్యక్షుడు ఉమామహేశ్వరరావు , జిల్లా గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ, లలిత మోహన్ రాష్ట్ర కార్యదర్శులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీగా విధులు నిర్వర్తించడం మంచి పరిణామం: ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి గన్నమనేని రామకృష్ణ ప్రసాద్




చీరాల, మే 16, ప్రజా పాలన : ప్రభుత్వ, ప్రైవేటు శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు నిజాయితీగా విధులు నిర్వర్తించడం మంచి పరిణామమని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ అన్నారు. బాపట్ల జిల్లా చీరాల రోటరీ కమ్యూనిటీ హాలులో, రోటరీ క్లబ్ ఆధ్వర్యం లో వివిధ ప్రభుత్వ, ప్రైవేటుశాఖల్లో నిజాయితీగా విధులు నిర్వర్తిస్తున్న 11మంది ఉద్యోగులను, ఒకేషనల్‌అవార్డులను అందించి, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏపీ హైకోర్టు న్యాయమూర్తి రామకృష్ణ ప్రసాద్ పాల్గొని,అవార్డులను ప్రదానం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేటుశాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సమాజసేవ చేసేందుకు చాలా అవకాశం ఉంటుందన్నారు. ప్రజలకు చక్కని సేవ చేయడం కంటే, అంతకన్నా ఆనందం మరొకటి లేదన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి తమకు చేతనైనంత సహాయాన్ని నిస్వా ర్థంగా ప్రజలకు అందించి భవిష్యత్తులో మంచిపేరు ప్రతిష్టలు పొందాలని ఆకాంక్షించారు. సత్కారం చిన్నదైనా అనేక మందిలో సత్క రించడం మంచి పరిణామమన్నారు. నిజాయితీ గల ఉద్యోగులను గుర్తించి సత్కరిస్తున్న రోటరీ ప్రతినిధులను న్యాయమూర్తి అభినందించారు. కార్యక్ర మానికి స్పాన్సర్‌గా, రొటేరియన్ ప్రముఖ సీనియర్‌న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్, మామిడాల వెంకట సుబ్బారావు వ్యవహరించారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు దోగుపర్తి వెంకట సురే ఎ. పోలుదాసు రామకృష్ణ, డాక్టర్ విస్తర్ల బాబురావు, వలివేటి మురళీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. చీరాల బార్‌అసోసియేషన్ ప్రతినిధులు నీలి కస్తూరినాథ్,న్యాయవాదులు రాజు వెంకటేశ్వరరెడ్డి, కరవది భాను ప్రకా ష్, శకుంతల, వెంక టేశ్వర్లు, కాసాని రాములు న్యాయమూర్తి రామకృష్ణ ప్రసాదును , మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## అంతర్జాతీయ స్థాయిలో చీరాల పేరుప్రఖ్యాతులు:మహారాష్ట్రలో యుద్ధ కళలశిక్షణ ఇస్తున్న చీరాలవాసి రెన్షి టి. వి. రమణ



చీరాల, మే 16, ప్రజా పాలన : పాహియాన్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ వారు, 15న మహారాష్ట్ర ఔరంగబాద్‌లో నిర్వహించిన, ర్యూ క్యూ కొబుడో బుకాన్, ఒకినవా వెప న్స్“బో “(లాంగ్ స్టిక్ ),నాన్‌చాకూ, సాయ్ (త్రిసూల్)ల సెమినార్ మరియు ట్రైనింగ్ క్యాంపు నందు, కొబుడో సౌత్ ఆసియా చీఫ్, వరల్డ్ ఫస్ట్ మార్షల్‌ఆర్ట్స్ డాక్టరేట్ చేసిన డాక్టర్ కొబుడో ఎ.యస్.కృష్ణమూర్తి మరియూ కొబుడో ఆంధ్రప్రదేశ్, తెలంగా ణ చీఫ్, ఇండియన్ కాంటీ నెంట ల్ ప్రెసిడెంట్, శ్రీమతి తోట కాత్యాయిని మెమోరియల్ మార్షల్ ఆర్ట్స్ ఫ్రీ ట్రైనింగ్ సెంటర్ ఫౌండర్, బ్లాక్ బెల్ట్ 7వడాన్ రెన్షి టి. వి. రమణ, విద్యార్థిని, విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. రెన్షి టి. వి. రమణ 1973 నుండి యుద్ధకళలు కఠిన అభ్యాస ము చేస్తూ,1977 నుండి శిక్షణ ఇస్తూ, చీరాల పట్టణంను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టినారు. జపాన్, ఒకినవా, అమెరికా, ఇటలీ, ఫిలి ప్పైన్స్, స్కాట్లాండ్ దేశాల అనుబంధంతో అంతర్జాతీయ సిలబస్ ను నేర్పుతున్నారు. చీరాల లో అనేక పర్యాయాలు మార్షల్ ఆర్ట్స్ ఫెస్టివల్స్, ఫ్రీ క్యాంప్స్, డెమోనిస్ట్రేషన్స్, 3 టోర్నమెం ట్ లు నిర్వహించడమే కాక, కొబుడో, కిక్ బాక్సింగ్, అయికిడో కళలను ఆంధ్రప్రదేశ్ లో ప్రవేశ పెట్టారు. 49 సంవత్సరాలనుండి ఈ యుద్ధ కళల అధ్యయనంలో అనేక మందికి శరీర, మానసిక సమస్యలను తగ్గించారు. గతంలో కుస్తీ, కర్రసాములకు చీరాల పేరుప్రఖ్యాతులు సాధిం చింది. వారికి సరిఅయిన సహకారం లేక మరుగున పడిపోయాయి. శరీరం శక్తీవంతంగా వుండాలంటే ఆ యా అంశాలపై అధ్యయనం చేసిన వారివద్దే నేర్చుకోవాలి. పూర్తి నాలెడ్జ్ లేనివారి శిష్యరికం ప్రమాదకరం.

## 70 కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని కాపాడండి: స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన తెలుగుదేశం నాయకులు



మచిలీపట్నం మే 16 ప్రజాపాలన : మచిలీపట్నం ఆర్.ఎస్.ఆర్.నెం. 371/ఏ1ఏ2లో పోలీసు శాఖ చెందిన సుమారు 70 కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని రాజకీయ పార్టీకి దారదత్తం చేయడాన్ని ఆక్షేపిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు స్పందనలో కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయం స్పందన కార్యక్రమంలో మాజీమంత్రి కొల్లు రవీంద్ర అదేశాలమేరకు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇలియాస్, కార్యదర్శి వెంకన్న 45 డివిజన్ ఇన్‌చార్జి పి.వి.ఫణికుమార్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అన్నం ఆనంద్, కార్పొరేటర్లు రాళ్ళకొట్టు రాము, దేవరపల్లి అనిత, దింటకుర్తిసుధాకర్, పార్టీ నాయకులుతో కలసి వైసిపి పార్టీ కార్యాలయానికి లీజుకు ఇవ్వడాన్ని అక్షేపిస్తూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మచిలీపట్నం నగరపాలక పరిధిలోని పోలీసులకు శాఖకు చెందిన ఆర్.ఎస్.ఆర్. నెం. 371/ఏ1ఏ2లో రెండు ఎకరాల భూమి సుమారు 70 కోట్ల విలువ చేసే భూమిని వై.ఎస్.ఆర్.సి.పి పార్టీకి 100 సంవత్సరాలకు లీజుకు ఇవ్వడాన్ని నగర ప్రజలు, తెలుగుదేశం పార్టీ పూర్తిగా ఆక్షేపిస్తుంది. గత 40 సంవత్సరాలుగా పోలీసు సిబ్బంది క్వాటర్స్ ఏర్పాటు చేసుకుని నివాసం వుంటున్న ప్రదేశం. శిథిలావస్థకు చేరుకున్న క్వాటర్స్ పునర్‌నిర్మాణం కోసం తొలగించడం జరిగింది. ఈ సమయంలోనే ఆ స్థలంమీద అధికార పార్టీ కన్నుపడి దానిని ఏవిధంగానైనా సొంతం చేసుకోవాలనే దురుద్దేశంతో వైసిపి పార్టీ కార్యాలయ నిర్మాణం పేరుతో ఆక్రమ దోపిడికి తెరతీసారని ప్రజాలు భావిస్తున్నారు. ప్రజాధనాన్ని కాపాడి, ప్రజలకు అండగా ఉంటూ వారి అభివృద్ధికి తోడ్పాటునందిచేందుకు ప్రజలు పాలకులను ఎన్నుకోవడం జరుగుతుంది. అలాంటి ప్రభుత్వ పాలకులు ప్రజాధనాన్ని ఒక రాజకీయ పార్టీకి ధారదత్తం చేస్తామంటే దానిని ప్రజలు ఎవ్వరు హర్షించరు. దీనికి అధికారులు వత్తుసుపలకడం చట్టపరంగా నేరం, న్యాయస్థానాల్లో బాధ్యులుగా నిలుచోవాల్సి వస్తుందని గుర్తుచేస్తున్నాం. కావున పురపాలక సంఘం సమావేశంలో హడావుడిగా టెబుల్ అజెండాతో మమా అనిపించి, రెవెన్యూ అధికారులపై వత్తిడి తెచ్చి ఈ స్థలాన్ని వైసిపి పార్టీకి ఇవ్వాలనే నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకొని పోలీసు శాఖ వారికి చెందిన స్థలాన్ని వారికి అప్పగించాలి లేదా ఏదైనా ప్రజాప్రయోజనాలకు వినియోగించాలని తెలుగుదేశం పార్టీ నగర ప్రజల పక్షాన డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ ఈ భూదోపిడీని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ప్రజాపోరాటం చేసేందుకు సిద్ధమని తెలిపారు.

## అర్జీదారుడు సంతృప్తి చెందేలా స్పందన లో సమస్యలను పరిష్కరించాలి: డిఆర్వో వెంకటేశ్వర్లు



మచిలీపట్నం మే 16 ప్రజాపాలన : స్పందనకు వచ్చిన అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని డిఆర్వో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం కలెక్టరేట్లోని స్పందన హాల్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్వో వెంకటేశ్వర్లు,ముడా వి సి బి. నారాయణరెడ్డి లు ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. అర్జీల స్వీకరణ అనంతరం స్పందన సమస్యల పరిష్కారంపై ఈ ఇరువురు సమీక్షించారు.. స్పందన సమస్యలనుఎప్పటికప్పుడు గడువులోపు పరిష్కరించాలని డీ ఆర్వో అధికారులకు సూచించారు. స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతులుబంటుమిల్లి మండలం అర్తమూరు ఫిషర్మెన్ సొసైటీ ఇ 54 అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు గ్రామ పంచాయతీ చెరువులు లీజును పునః పరిశీలించాలని వినతి పత్రం అందజేశారు. గుడివాడ బేతవోలుకు చెందిన వి. అనూషా యువతీ డి ఆర్వో కు ఒక అర్జీ అందచేసింది. తన తండ్రి వి. సోమశేఖర్‌మిలటరీలో 18 ఏళ్ళ పాటు పనిచేసి ఎక్స్ సర్వీస్ మెన్ కోటాలో గుడివాడ హెడ్ పోస్టాఫీసు లో యం.టి.యస్. గాపనిచేశారని తాన తండ్రి ఆరోగ్యము బాగుండనందున ప్రభుత్వము పోస్టాఫీసులో పోస్టింగు ఇచ్చారని, మా నాన్న చిన్నప్పటినుండి ఫిట్స్ లేవని డ్యూటీ వారి నిబంధనల మేరకు మిలటరీ కోటాలో గుడివాడ హెడ్ చేస్తున్నపుడు బాగానే పని చేసేవారని, ఇటీవల ఆరోగ్యముబాగోక ఫిట్స్ వస్తే, సరిగా డ్యూటీ చేయలేకపోవుచున్నారని పోస్టాఫీసులో ఫిట్స్ వచ్చి పడిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయని పోస్టలు యస్.పి. వి.ఆర్.యస్ పెట్టుకోండి ఎంతో కొంత డబ్బులు వస్తాయిని మీ అవుసరాలకు ఉపయోగపడుతుందని చెప్పినారు. ఈ కార్యక్రమంలో పలు సమస్యలపై అర్జీదారులు వినతి పత్రాలు సమర్పించగా, సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అర్జీలను ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

## ప్రజా సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం, రాష్ట్ర శ్రేయస్సే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం: వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ కరణం.వెంకటేష్



చీరాల, మే 16, ప్రజా పాలన : ప్రజాసంక్షేమమవే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని, రాష్ట్ర శ్రేయస్సే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ధ్యేయ మని, వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, చీరాల నియోజకవర్గంలో, నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో, చీరాల మండలం వాడరేవు-1 సచివాలయ పరిధిలో ని, కీర్తివారిపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత కార్యక్రమానికి విచ్చేసిన నియోజ కవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు కి, మహిళలు, గ్రామ పెద్దలు అపూర్వ స్వాగతం పలికారు. మొదటిగా గ్రామంలోని సచివాలయాన్ని సందర్శిం చి,గ్రామంలో గడప గడప కి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరాలు ఉన్న కరపత్రాలు, గడప గడపకు అందచేస్తూ పర్యటించారు. కార్యక్రమంలో ఆయన వెంట మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు, చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీని వాస రావు, కీర్తివారిపాలెం గ్రామ నాయకులు గడ్డం శ్రీనివాసరావు,జగన్ మోహనరావు ,సుబ్బారావు,నర్రా బ్రహ్మయ్య,ఎం పీ డీవో సాంబశివ రావు,.ఏపిఎం సుబ్బారావు,పంచాయతీ సెక్రెటరీ,సచివాలయసిబ్బంది,వాలంటీర్లు, వైసీపీనాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## గీతా వేసవిసందడికి విశేష స్పందన




చీరాల, మే 16, ప్రజా పాలన : గీతా సంస్థ వేసవిసెలవులను పురస్కరించుకొని, ప్రతి వారం ఏదో ఒక కార్యక్రమంతో విద్యార్థులను చదువు పట్ల ఆసక్తి పెంపొందించేందుకు కృషి చేస్తుందని ఆ సంస్థ చైర్మన్ వలివేటి మురళీకృష్ణ పేర్కొన్నారు. రోటరీ సామాజిక భవనం లో జరిగిన డిజిటల్ క్విజ్ లో మొత్తం 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించేందు కు ,భావి భారత శాస్త్ర సాంకేతిక నిపుణులు గా తీర్చిదిద్దేందుకు, గీతా సంస్థ యంగ్ సైంటిస్ట్ పేరుతో ప్రత్యేక కృషి చేస్తున్నామని ,అందులో భాగంగానే సైన్స్ సంబంధిత పోటీలు రాష్ట్ర వ్యాప్తంగా ఆన్లైన్ లోనూ ,అలాగే నేరుగానూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో విజేతలుగా నిలిచిన మొదటి, రెండు స్థానాల వారికి 1000 ,500 చొప్పున నగదు పారితోషికంతో పాటు ప్రశంసా పత్రాలు, పుస్తకాలను అందజేశారు. పూర్తిగా డిజిటల్ రూపంలో జరిగిన ఈ క్విజ్‌కి క్విజ్ మాస్టర్‌గా,పవని భానుచంద్ర మూర్తి వ్యవహరించారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ మువ్వల రామారావు, ఉమా మహేశ్వరరావు, నందమూడి కిరణ్, అల్లం లావణ్య, పి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం



వేదాద్రి మే 16 ప్రజా పాలన ప్రతినిధి ఇటీవల జరిగిన స్వామి వారి కళ్యాణ మహెూత్సవం భాగంగా సోమవారం భారీ అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా ఉల్లినదన గ్రామం కోసూరు మండలం కోసూరు మం డలం వాస్తవ్యులు 16నుండి 18 వరకు నిత్యఅన్నదా నం జరుపుతున్న భక్తులు కమిటీ సభ్యులు అందే సు బ్బారావు మరియు ఉప్పు నరసింహారావు మరియు రెడ్డి వీరాంజనేయులు మరియు ఉప్పు నరసింహారా వు సిద్ది రామారావు ఉప్పు కోటేశ్వరరావు మరియు గంపల శీను దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె.సురే ష్బాబు ఎక్స్ జడ్పిటిసి చల్లా వైకుంఠ రావు వేదాద్రి గ్రామం సర్పంచి పేరయ్య వీరందరూ కలిసి యోగా నంద లక్ష్మీ నరసింహ స్వామిఆలయంలో అన్నదాన కార్యక్రమం జరపడం జరిగింది ఈ కార్యక్రమంలో వే దాద్రి గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఆనంగి శ్రీనివాస్ యాదవ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చక్ర వేదాధ్యయన శిక్షణా తరగతులు ప్రారంభం



గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి మే 16 : గుంటూరు జిల్లా నల్లపాడు వద్ద శ్రీ చక్రాలయంలో శ్రీ చక్ర వేదాధ్యయన శిక్షణా తరగతులను శ్రీ శ్రీ శ్రీ విశ్వంభరానంద గిరిస్వామి ప్రారంభించారు. సోమవారం ఉదయం శ్రీ మహాగణపతి శ్రీ కుమార స్వామి సహిత శ్రీ చౌడేశ్వరి చంద్రశేఖర సమన్విత శ్రీ చక్రాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మరాజు చలపతిరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధానంగా అర్చకులకు వారానికి రెండు రోజులపాటు అనగా బుధ, శుక్ర వారాలలో ఈ శిక్షణా తరగతులు ఏర్పాటు చేయడం ఎంతో అభినందించదగిన విషయమన్నారు. కారంచేడులోని శ్రీ వశిష్ట ఆశ్రమ పీఠాధిపతి ప్రణావానంద గిరిస్వామి నేతృత్వంలో ఉత్తర ఆశ్రమ పీఠాధిపతి, గుంటూరు శ్రీ చక్రాలయ సర్వాధికార ప్రతినిధి శ్రీశ్రీశ్రీ విశ్వంభరానంద గిరి స్వామి వారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టుడం ఎంతో ముదావాహమన్నారు. ఈ కార్యక్రమంలో తర్కశాస్త్ర పండితులు బ్రహ్మశ్రీ ప్రాచార్య శ్రిష్టి లక్ష్మీ కుమార్ శర్మ, బోధకులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ బ్రహ్మశ్రీ అవ్వారు వెంకటేశ్వర్లు , ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మన నరసింహారావు, మాజీ కార్పొరేటర్ అడకా శ్రీనివాసరావు, భాషా పండితులు కంభంపాటి రాధాకృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం

## కావాలి: సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్



పల్నాడు జిల్లా నరసరావుపేట.మే 16.(ప్రజాపాలన ప్రతినిధి) :నరసరావుపేట కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. నరసరావుపేట పట్టణంలో అవ్వారు భవన్నారాయణ భవన్లో సిహెచ్. జక్రం, ఎస్. దేవి ల అధ్యక్షతన జరిగిన పార్టీ పట్టణ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించి నిరంకుశంగా ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఐ కార్యకర్తలు పాలకుల విధానాల పట్ల దీర్ఘ కాలిక పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడబలుక్కుని రేట్లు పెంచిన విధంగా పేద, మధ్యతరగతి ప్రజలపై పెట్రోలు, డీజిల్, గ్యాస్ అధిక ధరలు, పన్నుల భారాలను విపరీతంగా పెంచేశారనిఇది చాలదన్నట్టు రాష్ట్రప్రభుత్వం అడ్డగోలుగా కరెంట్ చార్జీలు, బస్సు చార్జీలు పెంచిందని, సామాన్యులు వాడుకునే నిత్యావసర సరుకుల ధరలు రెండింతలు మూడింత లై పేద ప్రజల బ్రతుకు జీవనం భారమైనద న్నారు. సిమెంటు ఇనుము ఇసుక రేట్లు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదన్నారు. అసలే రెండు సంవత్సరాలుగా కరోనా కష్టకాలం నుండి బ్రతికి బయట పడ్డ ప్రజలపై ఈ విధమైన ధరల పన్నుల భారాన్ని మోపడం దుర్మార్గమని ప్రజలు ప్రభుత్వాల విధానాలపై దీర్ఘకాలిక పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి, కాసా రాంబాబు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భావించి గత 97 సంవత్సరాలుగా దేశంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కార్మికులకు కర్షకులకు కూడు గూడు నీడ కల్పించాలని అనేక పోరాటాలు చేసి లక్షలాది ఎకరాల భూములు పంచిందని కష్టజీవుల కార్మికుల సమస్యలపై వారి హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు చేస్తోందని అన్నారు. పార్టీ జాతీయ మహాసభలు అక్టోబర్లో విజయవాడలో రాష్ట్ర మహాసభలు ఆగస్టులో విశాఖపట్నంలో జరుగనున్న సందర్భంగా శాఖలు, మండల, నియోజకవర్గ, జిల్లా, మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో మన నరసరావుపేట పట్టణ మహాసభలు జరుగుతున్నాయని మహాసభలో నూతన కమిటీని ఎన్నుకుని పట్టణ ప్రాంత పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేయాలన్నారు. అనంతరం మహాసభ లో నూతన కమిటీని ఎన్నుకున్నారు 21 మంది పట్టణ సమితి సభ్యులుగా ఏడుగురితో కార్యవర్గ సభ్యులు గాను పట్టణ కార్యదర్శి గా వైదన వెంకట్, సహాయ కార్యదర్శిగా షేక్ చిన జాన్ సైదాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సిపిఐ నరసరావుపేట పట్టణ నూతన కమిటీ సభ్యులను సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబులు అభినందించారు. ఈ మహాసభకు ముందుగా సిపిఐ సీనియర్ నాయకులు షేక్ బుడే గారు జెండా ఆవిష్కరణ చేశారు. మహా సభలో సిపిఐ నరసరావుపేట ఏరియా కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య, రొంపిచర్ల మండల కార్యదర్శి సత్యనారాయణ రాజు, హె%శ్రీఝ% పారెన్స్, శోభ, కుమారి, అంకమ్మరావు, పున్నయ్య, నాగేశ్వరరావు,యు.రాజు,కాళిక, సంపత్, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల్లో 17 నుండి 30 వరకు వేసవి శిక్షణా శిబిరాలు

### గ్రంథాలయ అధికారి మోర్ల శ్రీనివాసరావు



ప్రజాపాలన - పిట్టలవానిపాలెం : పిట్టలవానిపాలెం, చందోలు శాఖ గ్రంథాలయాల నందు ఈ నెల 17 నుండి 30 వరకు వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి మోర్ల శ్రీనివాసరావు తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరాల్లో విద్యార్థులకు కథలు చెప్పడం చదివించడం, పుస్తకాల పై అవగాహన కల్పించడం చిత్రలేఖనం, మొదలగు విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈ వేసవి శిక్షణా శిబిరాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువు విద్యార్థులు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.ప్రతి వారం నిర్వహించే కార్యక్రమాల్లో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.పిట్టలవానిపాలెం శాఖ గ్రంథాలయం నందు సోమవారం నుండి గురువారం వరకు చందోలు శాఖ గ్రంథాలయం నందు శనివారం నుండి ఆదివారం వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఈ వేసవి శిక్షణా తరగతులకు పంపించాలని ఆయన కోరారు.ఈ వేసవి శిక్షణా శిబిరాలలో స్వచ్ఛందంగా విద్యార్థులకు కథలు చెప్పడానికి ఉత్సాహవంతులైన యువకులు, రిటైర్డ్ ఉద్యోగులు గ్రంథాలయాల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలని అయన కోరారు.

## చిప్పలేరు వాగులో వ్యక్తి గల్లంతు




కావలి మే 16ప్రజాపాలన ప్రతినిధి : కావలి రూరల్ మండలం బట్లదిన్నె గ్రామానికి చెందిన రైతు బండ్ల సురేష్ (34)గల్లంతు చిప్పలేరు వాగు దాటుతూ గల్లంతైన విషయం సోమవారం వెలుగులోకి వచ్చింది.అసని తుఫాన్ వర్షం భీభత్సానికి ఉధృతంగా చిప్పలేరు వాగు ప్రవహిస్తున్న ప్రవహిస్తున్న విషయం తెలిసిందే.-వాగు అవతల ఉన్న పత్తి పొలం చూసేందుకు అవతలకు వెళ్లి తిరిగి వస్తున్న తరుణంలో ప్రమాదవశాత్తు చిప్పలేరు లో సురేష్ గల్లంతు తో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది .గల్లంతైన బండ్ల సురేష్ కు భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉ న్నారు.గ్రామస్తులు, పోలీసులు గల్లంతైన సురేష్ కోసం గాలిస్తున్నారు.

## వ్యవ"సాయా"నికి భరోసా



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి : ఖరీఫ్ సాగుకు ప్రారంభంలోనే పెట్టుబడి సాయం చేయడం, గ్రామాలలోనే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి విత్తనం దగ్గరనుంచి పంటలు అమ్మకం పూర్తయ్యేవరకు ప్రభుత్వం అండగా ఉండటం వంటి కార్యక్రమాలతో రైతాంగానికి మేలు చేసేలా, వ్యవసాయానికి భరోసా కల్పించేలా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కృషిచేస్తున్నారని రాష్ట్ర జలవనరులు శాఖామాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. సోమవారం పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణంలోని ఏ వన్ కన్వెన్షన్ సెంటర్ లో జిల్లా పరిపాలనాధికారి శివశంకర్ ఆధ్వర్యంలో జరిగిన రైతు భరసా కార్యక్రమంలో ఆయన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజినితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఇచ్చిన మాటలకు కట్టుబడిన ముఖ్యమంత్రి: మంత్రి రజని.

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని మాట్లాడుతూ నాలుగో ఏ డాది రైతు భరోసా - పీ ఎం కిసాన్ పథకం తొలి దశ నగదు జమ కార్యక్రమాన్ని ఖరీఫ్ సాగుకు ముందే రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లాలో రైతులకు రైతు భరోసా - పీఎం కిసాన్ పథకం పెట్టుబడి సాయం ఎంత గానో ఉపయోగపడుతుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఎకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు.

సాగుకోసం చేస్తున్న నగదు సాయం గొప్ప వరం: కలెక్టర్ శివశంకర్

జిల్లా కలెక్టర్ శివ శంకర్ మాట్లాడుతూ రైతు భరోసా - పీఎం కిసాన్ పథకం ద్వారా ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయ సాగుకోసం చేస్తున్న నగదు సాయం గొప్ప వరమన్నారు. రైతుల శ్రమను, కష్టాన్ని ఎప్పటికీ వెలకట్టలేమన్నారు. మనసున్న ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రైతులకు సంక్షేమ పథకాలను వ్యవసాయ శాఖ ద్వారా అందించడం అభినందనీయమన్నారు. పల్నాడు జిల్లాలోని రైతులంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని మెరుగైన వ్యవసాయాన్ని కొనసాగించి మేల్కైన ఫలితాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మురళి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బెన్ని, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కాంతారావు, శాస్త్రవేత్తలు శివన్నారాయణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ డెంగీ దినోత్సవం



గోకవరం ప్రజా పాలన విలేకరి మే 16: జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా గోకవరం మండలం గోకవరం మెయిన్ సచివాలయమునందు వాలంటీర్లకు, ఆశాలుకు అవగాహన . డెంగీ కార్యక్రమం గూర్చి స్లొగన్స్ చెప్పించడ మైనది.ఈ సమావేశంలో పంచాయతీ ఈ.ఓ.టంకాల శ్రీనివాస్,వై. ఎస్.ఆర్ సి పి సీనియర్ నాయకులు వరసాల ప్రసాద్,కర్రి సూరారెడ్డి మాట్లాడుతూ ప్రజలలో డెంగీ నివారించుటకు పరిసరాల శు భ్రత మురికినీటి నిల్వలను నిర్మూలించుట ద్వారా డెంగీ నుండి రక్షించు కోవచ్చునని తెలిపారు. వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ.మేరీ కృప,ఎమ్.పి.హెచ్.ఈ.ఓ.వై. యెస్.రాయుడు మాట్లాడుతూ దోమ కుట్ట గూడదు,దోమ పుట్టకూడదని అందరితో నినాదాలు చేయిస్తూ,డెంగీ నిర్మూలన సమైక్యముగా అందరూ చేయి చేయి కలపాలని.కార్యక్రమం అనంతరం ర్యాలీని నిర్వహించి డెంగీ నివారణ పై నినాదాలు తెలిపారు. పంచాయతీ ఈ. ఓ.మాట్లాడుతూ ప్రతీ శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రై డే లో వాలంటీర్లు కూడా భాగస్వాములు అవ్వాలని సూచించారు. వైద్య సిబ్బంది హెచ్.ఈ. శైలజ,యెస్.టి.యెస్.శ్రీనివాస్,హెల్త్ సూపర్ వైజర్లు అశోక్ వర్ధన్, సుజాత, లక్ష్మి కాంతం, పి.హెచ్.ఎన్. భారతి ఏ.ఏన్.ఎమ్ లు హెల్త్ అసిస్టెంట్స్ పవన్, రమణ, పూడి అప్పారావు, శ్రీను,ధనరాజు,మస్తాన్, నవీన్లు ఆశాలు పాల్గొన్నారు.

## గుడివాడ లోని గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మే16: గుడివాడ పట్టణంలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో ఈనెల 17వ తేదీ నుండి విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారిణి రమాదేవి తెలియజేశారు.గుడివాడ పట్టణం రైతు బజార్ వద్ద గల షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో లైబ్రేరియన్ రమాదేవి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 17వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు గండాలయం లో విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటలనుండి 12 గంటల వరకు జరిగే విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తి, చిత్రలేఖనం ,డిబేట్, తదితర అంశాలపై శిక్షణ ఇస్తామని గుడివాడ పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రమాదేవి తెలియచేశారు.

## సమస్యలపై సమిష్టిగా పోరాడాలి: బహుజన పరిరక్షణ సమితి



గోకవరం ప్రజాపాలన విలేఖరి మే 16 :ఎస్సీ,ఎస్టీ,బీసీ,క్రిస్టియన్,ముస్లిం మైనారిటీల ఐక్యవేదికగా సమస్య మీది - పోరాటం మాది అంటూ పిలుపునిస్తూ గోకవరం మండల కేంద్రంగా "బహుజన పరిరక్షణ సమితి"ఏర్పాటైంది.రిజిస్ట్రేషన్ పూర్తైన సమితి పరిచయ వేదికను,లోగో లాంచింగ్ ను సమితి సభ్యులు ఏర్పాటు చేశారు.అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు సమర్పించిన అనంతరం రిజిస్ట్రేషన్ ప్రతిని జక్కల బాపిరాజు,సమితి లోగోను ఇజ్జిన వెంకట రత్న వర ప్రసాద్ ఆవిష్కరించారు.అనంతరం కార్యవర్గం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా వాటి ఫలాలు సామాన్యులకు ఇంకా అందని ద్రాక్ష గానే మిగిలిపోతున్నాయి.రాజకీయ,సామాజిక,ఆర్థిక అంశాల్లో సైతం విరోధులుగా నటిస్తూ ప్రజలను వంచిస్తున్న తోడేళ్ల స్వభావం కలిగిన సమాజంలో ఉన్నాం.సమస్య పరిష్కారం కోసం ఎవరిని ఆశ్రయించాలన్నా తెరవెనుక రాజకీయాలతో ప్రజలు విసిగిపోయి తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. ఇలాంటి వ్యవస్థలో మావంతుగా మార్పుకోసం,పీడిత,బాధిత ప్రజలకు అండగా వారితరపున పోరాడటానికి మేము ఉన్నాం అనే భరోసానిచ్చే ఉద్దేశ్యంతోనే సమన్యాయం,సమానత్వం లక్ష్యంగా "బహుజన పరిరక్షణ సమితి"ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మెప్పెల్లి జయరాజు,మోటపర్తి ఆనంద్,గునిపే సూర్యచంద్ర,ఇజ్జిన కిరణ్ కుమార్ ,జక్కల నాగేశ్వరరావు,అల్లాడి విద్యాసాగర్, నేతల నరేంద్ర,గునీపే రవిచంద్ర,బూసి అర్జున్,జక్కల నగేష్,గొట్టాల రాజు,చిక్కాల వేంకటేష్,కందికట్ల అరవాల రాజు,చిక్కాల అప్పారావు,మెల్లిమి బాబూరావు.గునిపే బాలచంద్ర,కోట వీరబాబు, కందికట్ల కమల్ కుమార్,బేధంపూడి రత్నం,బెల్లాని భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈబీసీ నేస్తం పోర్టల్ లో పాస్టర్ల పేర్లు నమోదు చేసుకోవాలి: డైరెక్టర్ వరసాల




గోకవరం ప్రజాపాలన విలేకరి మే 16 :రాష్ట్ర ప్రభుత్వం పాస్టర్లు కోసం ప్రకటించిన గౌరవ వేతనం లో కొన్ని అభ్యంతరాలు తొలగిస్తూ చిన్న సవరణలు జరిగాయని అని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వరసాల కుమారి ప్రసాదు విలేఖర్ల సమావేశంలో సోమవారం తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల్లో ప్రకటించిన విధంగా దైవ సేవకులు గౌరవ వేతనం అందజేయాలనే ఉద్దేశంతో అనేక ఆటంకాలను అధిగమించి అందరికీ ఉపయుక్తంగా ఉండే విధంగా నిబంధనలను సవరించడం జరిగిందని అని ఆమె తెలియజేశారు. ఈనెల 25వ తేదీన దైవ సేవకులు తమ వివరాలు సంబంధించిన సచివాలయంలో అందజేసి ఈబీసీ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని చర్చ్ పేరుతో స్థలము డాక్యుమెంట్ తహసీల్దార్ ఇచ్చే పొజిషన్ సర్టిఫికెట్ లేదా విలేజ్ రెవెన్యూ అధికారి , వార్డ్ వెల్ఫేర్ సెక్రెటరీ జారీ చేసిన వెరిఫికేషన్ సర్టిఫికెట్, చర్చ్ పేరుతో బ్యాంక్ అకౌంట్ కాపీ, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ తో పాటు ఎటువంటి ఇతర ఆదాయం చర్చకు లేదని డెకరేషన్ ఫామ్ విధిగా పొందుపరచాలని ఆమె తెలియజేశారు.

## చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



కావలి మే 16ప్రజాపాలన ప్రతినిధి :కావలి ముసునూరు చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. శరీరం కుళ్ళి దుర్గంధ భరితమైన వాసన బట్టి సుమారు నాలుగు రోజుల క్రితం మృతిచెందినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. -బట్టలు లేకుండా మృతదేహం ఉన్న పరిస్థితులను బట్టి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి కావలి రూరల్ పోలీసులు విచారణ చేస్తున్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

## ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మే16: గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈడుపుగంటి వెంకటేశ్వరరావు ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న పలువురు క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు తమను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి కు పోటీల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. క్రీడలను ప్రోత్సహించడంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ అనేక చర్యలు తీసుకుంటుందని చంటి అన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ పోటీల నిర్వాహకులు సుబ్రహ్మణ్యం ,మణికంత, అజయ్ బసవ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల లో పోర్టు పనులు ప్రారంభిస్తాం: ఎంపీ బాలశౌరి




పెడన ప్రజాపాలన ప్రతినిధి : సోమవారం మార్కెట్ యార్డ్ నందు జరిగిన రైతు భరోసా నాల్గోవ విడత కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీ బాలశౌరి పాల్గొన్నారు అనంతరం బాలశౌరి మాట్లాడుతూ మచిలీపట్నంలో వైద్య విద్య కళాశాల పెడన మచిలీపట్నం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వైద్యం కొరత తీరుతుందని అని అన్నారు ఎప్పటి నుంచో మచిలీపట్నం, పెడన సముద్ర తీర ప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్న మచిలీపట్నం పోర్ట్ మూడు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఆయన అన్నారు పోర్ట్ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి యుద్ధప్రాతిపదికన ఇచ్చిన మాట ప్రకారం పూర్తి చేసి మచిలీపట్నం వాసుల చిరకాల స్వప్నం పోర్ట్ తో నెరవేరుస్తామని అన్నారు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు పోర్ట్ తో తీరుతాయని ఉద్యోగాల కోసం వేరే ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదని అన్నారు జూన్ 10వ తేదీ నాటి కల్లా కృష్ణా డెల్టా ప్రాంత వ్యవసాయదారులకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. సోమవారం ఉదయం 9:30 గంటలకు మచిలీపట్నం లో జిల్లా కోర్టు రోడ్ లో ఉన్న స్థలం పరిశీలించి అందులో రానున్న ఎన్నికల లోపు డా.భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ హాల్, ఫంక్షన్ హాల్, స్కిల్ డేవేలెప్మెంట్ సెంటర్ నిర్మిస్తామని తెలిపారు.

## మహీ పేరును దుర్వినియోగంపై కోర్టు ఆగ్రహం

అనంతపురం,ప్రజాపాలన ప్రతినిధి : మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (మహీ) తమ న్యాయ పోరాటంలో ప్రధానమైన అవరోధాన్ని తమ పేరును పోలినట్లుగా పేర్లు పెట్టుకుని కార్యకలాపాలు నిర్వహిస్తోన్న సంస్థలపై విజయం సాధించింది. ఈ సంస్థలు మణిపాల్ బ్రాండ్ పేరు, ట్రేడ్ మార్క్ ను తమ సొంత లాభం కోసం దుర్వినియోగం చేయడంతో పాటుగా విద్యారంగంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఈ తరహా కార్యకలాపాలు అన్యాయం, నిజాయితీ లేనటువంటివిగా బెంగళూరు అదనపు జిల్లా సెషన్స్ కోర్టు వెల్లడించింది. అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు, బెంగళూరు రూరల్ డిస్ట్రిక్ట్ న్యాయమూర్తి బసవరాజ్ చెంగ్జి తమ మధ్యంతర ఆదేశాలను ఇస్తూ.. మణిపాల్ గ్రూప్ ట్రేడ్ మార్క్, మణిపాల్ పదంతో కూడిన ఇతర గుర్తులను ఏదైనా పదంతో కలిపి లేదా కలుపకుండా లేదా అదే తరహా లేదా మోసపూరితంగా మహీ, మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (డీమ్డ్ యూనివర్శిటీ), మణిపాల్ యూనివర్శిటీ ని ఏకవచనం లేదా మరే ఇతర పదం లేదా మోనోగ్రామ్, లోగోలతో కలిసి వినియోగించడం, ప్రచురించడం, ప్రచారం చేయడం లేదా ప్రకటనలివ్వడం వంటివి తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకూ ఏ విధంగా వినియోగించినా సరే కోర్టు ఆదేశాల ఉల్లంఘన, అన్యాయమైన పోటీగా పరిగణించడం జరుగుతుందని వెల్లడించారు.

## తూతూ మంత్రంగా వేసిన తెల్లబాడు గ్రామ నుంచి పాత ఉప్పలపాడు వెళ్లే తారు రోడ్డు



వినుకొండ మే 16(ప్రజాపాలన ప్రతినిధి):నూజెండ్ల మండలం: తెల్లబాడు గ్రామం నుంచి పాత ఉప్పలపాడు వెళ్లే గ్రామీణ లింకు రోడ్డు తూ తూ మంత్రంగా పనులు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. గత పది సంవత్సరాలుగా రోడ్డు లేక కుర్రో మొర్రో అంటున్నా గ్రామ ప్రజలు రెండు నెలల క్రితం రోడ్డు వేయడంతో సంతోషపడ్డారు అంతలోగా రెండు నెలల గడవక ముందే రోడ్డు పై పెద్ద గుంత ఏర్పడిందని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ సమస్య ఎదురైందని గ్రామంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటు వైపుగా వస్తున్న యువకులు గుంట చూసి ప్రమాదాలకు ఎవరు కూడా గురికాకుండా ఉండేందుకు తెల్లబాడు యువకులు రావుల సాయి ప్రసన్న కుమార్, చందు గుంతకు రాళ్లు వేసి గుంతను పూడ్చడం జరిగింది. కంభంపాడు గ్రామ అటో యూనియన్ ప్రెసిడెంట్ కోణ శ్రీనివాసరావు గుంతను పరిశీలించి, వారు యువకులను అభినందించారు. యూనియన్ ప్రెసిడెంట్ కోణ శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండు నెలల కాక ముందే ఇలా గుంట పడతం చాలా దారుణమన్నారు. ఈ సమస్య ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లాతాను యువకులకు తెలిపారు.

## వెన్నెల బార్ అండ్ రెస్టారెంట్ ను మూసివేయాలి



వినుకొండ మే 16 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరా నగర్ డ్రైవర్ కాలనీ ఎస్టీ కాలినీ రాజీవ్ నగర్ కాలనీ సమీపాన మహాత్మ జ్యోతిరావు పూలే బి సి గురుకుల పాఠశాల యేసు క్రీస్తు ప్రార్ధన మందిరం జయకృష్ణలి లిరెసిడెన్షియల్ క్వార్టర్స్ పక్కన ప్రభుత్వ పర్మిషన్ లేకుండా వెన్నెల బార్ అండ్ రెస్టారెంట్ ను ప్రారంభించారు. తక్షణమే దానిని తొలగించి ఈ ప్రాంత ప్రజలకు మహిళలకు విద్యార్థిని విద్యార్థులకు సామాన్య పౌరులకు శాంతియుతమైన ప్రశాంతమైన జీవితాన్ని కల్పించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ గారు శివశంకర్ ని కలిసి వినతి పత్రం అందించిన పల్నాడు జిల్లా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పల్నాడు జిల్లా ఇంచార్జ్ నేరెళ్ల రాజు మరియు ఆ ప్రాంత ప్రజలు మహిళలు యువకులు కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ మే 16 (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిగడప గడపకు మన ప్రభుత్వంలి కార్యక్రమం ప్రారంభం సందర్భంగా వినుకొండ పట్టణం లోని గుంటి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన లివినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మానాయుడు. అనంతరం శావల్యాపురం మండలం కనమర్లపూడి గ్రామంలో గడప గడప ను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనయుడు సందర్శించి అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు , ఎవరికైన సంక్షేమ పథకాలు అందకుంటే వాలంటీర్ కి మరియు సచివాలయం సిబ్బంది కి చెప్పి సత్వర పరిష్కారాన్ని చూపించారు. గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఏదైనా సమస్యలు ఉంటే నిర్భయంగా చెప్పాలని ప్రజలతో అన్నారు. వారితో పాటు నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## సీఈసీగా రాజీవ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

న్యూఢిల్లీ, మే 15: భారత ఎన్నికల ప్రధానాధికారి(సీఈసీ)గా రాజీవ్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. 2025 ఫిబ్రవరి వరకూ ఆ పదవిలో కొనసాగనున్నారు. భారత ఎన్నికల సంఘం(ఈసీఐ)లో ఆయన 2020 సెప్టెంబరు 1 నుంచి ఎన్నికల అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఎన్నికల సంఘానికి సారథ్యం వహించే బాధ్యతను తనకు అప్పగించడం గౌరవంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ పేర్కొన్నారు.

## ఎస్సీ ,ఎస్టీ చట్టాన్ని దుర్వినియోగం చేయడం సరైన దొరణీ కాదు: ఎస్.మల్లి




కావలి మే 16ప్రజాపాలన ప్రతినిధి :దేశంలో ఎస్సీ ఎస్టీ చట్టాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడం సరైన దొరణీ కాదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం కావలి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో వి. కే శీను నాయక్ కు వినతి పత్రం అందించారు. అనంతరం ఎస్.మల్లి మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ చట్టాలని దేశంలో రాజకీయ ప్రయోజనాలకి వాడుకోవడం సరైన పద్ధతి కాదని రాష్ట్రంలో ప్రస్తుతం జగనన్న నాయకత్వంలో వచ్చిన ప్రభుత్వం గతంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ చట్టాలని ప్రత్యర్థులపై కక్ష తీర్చుకోవడానికి వాడుకున్న రే కానీ దళితుల కోసం ప్రవేశపెట్టిన చట్టాన్ని రాజకీయ నాయకులు దుర్వినియోగం చేయడం వల్ల గతంలో ఇలాంటి కేసులను సుప్రీంకోర్టు పరిగణనలోనికి తీసుకుని పలు కేసులను కొట్టివేయడం జరిగిందని అన్నారు. దళిత, గిరిజన ఉద్యోగస్తులు ఆందోళనలు చేసి 76 మంది దళిత గిరిజనులు మృతి చెందితే మరల చట్టాన్ని పునఃపరిశీలించి చట్టాలను సాధించుకుందామని అన్నారు. దళిత గిరిజన ఉద్యోగస్తుల వల్ల పాలకవర్గ చేతులలో ఈ చట్టం ఆయుధంగా మారిందని ఏ రోజు కూడా ఈ చట్టాన్ని రద్దు చేసినందుకు వ్యతిరేక పోరాటం చేయలేదని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రతి నియోజకవర్గంలో సుమారు 15 ఎస్సీ, ఎస్టీ కేసులు రాష్ట్రంలో 1326 కేసులు ప్రత్యర్థులపై నమోదై ఉన్నాయి అని అన్నారు. ఈ ఎస్సీ ఎస్టీ చట్టాలను దుర్వినియోగం చేయడం వల్ల అసలైన పేదలకు ఈ చట్టం వల్ల రక్షణ లేకుండా పోయిందని ఎన్నో త్యాగాల ఫలితంగా సాధించుకున్న చట్టాలను పాలకవర్గం దుర్వినియోగం చేయడం ఆపాలని అన్నారు. పాలక వర్గాల చేతుల్లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు పావులుగా మారి తగ్గింపు ప్రత్యర్థులపై కేసులు పెట్టి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని కుల వివక్షకు అత్యాచారాలకు దోపిడీలను నివారించేందుకు రూపకల్పన చేసిన ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయడం అరికట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్డా వాసు, జలదంకి మాల్యాద్రి, లక్ష్మీ నరసయ్య, తిరుపతి, బ్రహ్మయ్య శ్రీనివాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు డి బిఎఫ్ కార్యాలయంలో 2566 వ బుద్ధ పౌర్ణమి మహోత్సవం



చిలకలూరిపేట: 16-మే (ప్రజా పాలన (ప్రతినిధి) గుంటూరు నగరంలో డి బిఎఫ్ కార్యాలయం నందు బుద్ధ భగవానుడి యొక్క జయంతి మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా కొరివి వినయ్ గారి అధ్యక్షతన డి బిఎఫ్ కార్యాలయం అరండల్ పేట నందు జరిగింది ఈ కార్యక్రమంలో డి బిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు వినయ్ కుమార్ గారూ బుద్ధ భగవానుని నమ్మి పరివర్తన ఉద్యమం ద్వారా సమాజంలో అసమానతలు వీడి మూఢత్వం లో ఉన్నభారత సమాజానికి సరికొత్త సమత మమత సమాజాన్ని ఆవిష్కరించారని తెలిపారు నవ్య సమాజాన్ని స్థాపించాలంటే బుద్ధ భగవాన్ భావజాలాన్ని కలిగి ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు బౌద్ధ ధర్మాన్ని పాటించి అనేకులను బుద్ధధర్మ మార్గంలో నడిపించారు ఆయన అనుచరులను సాంస్కృతిక మార్గంలో నడిపించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగించాలని అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్ గారు కోరారు ఈ కార్యక్రమంలో పొందుగల ప్రకాష్ గారు చంద్ర నాయక్ గారు భూపతి సునీల్ కుమార్ గారు గ్యార రత్తయ్య జొన్నలగడ్డ శ్రీకాంత్ గారు అనిల్ కుమార్ పున్నయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బాప్టిస్ట్ చర్చి పున ప్రతిష్ట మహోత్సవం



వినుకొండ మే 16 (ప్రజాపాలన ప్రతినిధి): ఈపూరు మండలం కొండ్రముట్ల గ్రామం నందు తెలుగు బాప్టిస్ట్ చర్చి పున ప్రతిష్ట మహోత్సవానికి గ్రామ మహిళలు వంద రోజుల్లో చర్చి పునర్నిర్మించారు ఆ దేవునీ ఆశీస్సులు కుడి వచ్చిన సంఘం పైన మెండుగా ఉండాలని ముఖ్య ప్రసంగీకులు సమావేశపు బాప్టిస్ట్ ఆఫ్ చర్చి కావలి జెనరల్ సెక్రటరీ సన్నివిలాస్ తెలియజేశారు. ఈపూరు మండలం కొండ్రముట్ల గ్రామంలోని %ంఔ% కాలనీ లో నూతన తెలుగు బాప్టిస్ట్ సంఘం పున ప్రతిష్ఠా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ ఆఫ్ వినుకొండ అధ్యక్షులు , సువార్తికులు పీ. ఇమ్మన్యుల్ అధ్యక్షత వహించిగ సెక్రటరీ రెవరెండ్ ప్రకాష్ రావు, ట్రెజరర్ రెవరెండ్ ప్రసాదరావు, సంఘ కాపరి మొండితోక యోగయ్యలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముందుగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన సమావేశపు బాప్టిస్ట్ ఆఫ్ చర్చి జెనరల్ సెక్రటరీ సన్నీవిలస్, నర్తరెన్ జోనల్ అసోసియేషన్ ట్రెసరెర్ (%ూదీజ%)జయరాజులు చేతులు మీదుగా నూతన బాప్టిస్ట్ దేవాలయాన్ని ప్రాబించారు . ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామములో వంద రోజులలో మంచి దేవాలయాన్ని నిర్మించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఆ దేవుని వాక్యము ప్రజలకు వినబడాలనే ఒక ఆశయంతో పెద్దలు చేస్తున్న ఈ గొప్ప పరిచర్య మన యొక్క కుటుంబాలు బలపరచలన్నరు. ఇంత గొప్ప చర్చి ఒప్పింగ్ కి పిలిచిన ప్రతి ఒక్కరికి ఆ దేవాది దేవుడైన యెహోవా సన్నిధి మీ అందరికీ ఎల్లప్పుడూ తోడు ఉండాలని అన్నారు. అనంతరం చర్చి ప్రతిష్ట సందర్భంగ గ్రామంలో బారి అన్నదాన కార్యక్రమం ఏర్పటు చేశారు.

## డెంగ్యూ వ్యాధి పై జాగ్రత్తలు, అవగాహన




చందోలు (పిట్టలవాని పాలెం - ప్రజాపాలన) : జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా పిట్టలవానిపాలెం మండల పరిధిలోని చందోలు పి. హెచ్.సీ లో వైద్యురాలు నాగలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగ్యూ రాకుండా ఉండేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో స్థానిక ప్రజలకు వివరించారు. డెంగ్యూ నివారణ చర్యలను ఎలా తీసుకోవాలో వైద్యురాలు నాగలక్ష్మి తెలిపారు. దోమ కాటుకు గురికాకుండా చూసుకోవడమే డెంగ్యూ నివారణకు ప్రధాన మార్గమని వివరించారు. ఇంటి పరిసరాల్లో దోమలు వృద్ధి చెందకూడా చూసుకోవాలని తెలిపారు. దోమలకు ఆవాసాలుగా ఉండే నీటి తొట్టెలు, గుంతల్లో నీరు నిల్వ ఉ ండకుండా చూసుకోవాలన్నారు. ఘన వ్యర్థాలను ఇళ్లకు దూరంగా వేయాలని... దోమ లార్వాలను నిర్వీర్యం చేయడానికి పురుగుమందులు స్ప్రే చేయాలన్నారు. శరీరం పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు వేసుకోవాలని సూచించారు. డెంగ్యూ వ్యాప్తి, నివారణపై పి. హెచ్.సీ పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కలిపించేల చర్యలు తీసుకుంటున్నామన్నారు. తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, వికారం, వాంతులు, దద్దుర్లు వంటి లక్షణాలు ఉన్న...లేదా జ్వరంతో పాటు ఏవైనా రెండు ఇతర లక్షణాలు కనిపిస్తే అది వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఈఎన్ఓ నాగేశ్వరరావు, మండల సూపర్వైజర్ లు నరసింహారావు, రూతమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గుడివాడ ఆర్డీవో కార్యాలయం నందు స్పందన కార్యక్రమం నిర్వహించిన ఆర్డిఓ పద్మావతి



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మే16: సోమవారం గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ ఆర్డిఓ పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన పలువురు తమ సమస్యల అర్జీలను ఆర్డిఓ పద్మావతి కి అందజేశారు. న్యాయబద్ధమైన ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని , ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీలేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆర్డీవో పద్మావతి అన్నారు. డివిజన్ పరిధిలో స్పందన గ్రీవెన్స్ ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అధికార యంత్రాంగాన్ని ఆర్డీవో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నమాచార్య జయంతి వేడుకలు




విజయవాడ మే 16(ప్రజాపాలన)శ్రీ తాళ్ళపాక అన్న మాచార్య 615వ జయంతి ఉత్సవాలు పురస్కరిం చుకొని విజయవాడ గాంధీ నగరం నందు గల గ్రం థా లయ వర్ణంలో కంచికచర్ల గ్రామానికి చెందిన చిన్నారులు శ్రీ నటరాజ నాట్య కళా మండలి నిర్వాహకులు నిర్మల అధ్వర్యంలో పలు నాట్యం ప్రదర్శన సోమవా రం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ పిల్లలు విద్యతోపాటు ఇలాంటి సంస్కృతి కా ర్యక్రమాలపై మొగ్గు చూపడం ఈ రోజుల్లో చాలా ఆ నందదాయకం అన్నారు ఈ కార్యక్రమంలో నాట్యం చేసిన చిన్నారులు యం.లక్ష్మీ ప్రియా, లాస్య ప్రియ, వన్ మై, హారిక, సాయి సంగీత, నిర్విఘ్న, కేతన,

## మండల విద్యాశాఖ అధికారి గా బొడ్డు శ్రీనివాస్ పదవీ బాధ్యతలు స్వీకరణ




గన్నవరం ప్రజా పాలన ప్రతినిధి మే16:బాపులపాడు మండలం విద్యాశాఖ అధికారి గా బొడ్డు శ్రీనివాస్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది ప్రస్తుతం ఆయన పెదపారుపూడి మండలం విద్యాశాఖ అధికారి గా కూడా పనిచేస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా బాపులపాడు ఎం ఈ ఓ ఇంచార్జ్ గా పనిచేసిన పంతగాని రత్నకుమార్ ముసునూరు మండలంకు బదిలీ అయ్యారు. బాపులపాడుఎం.ఈ.ఓ, గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ ను మండల విద్యా శాఖ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి సన్మానించారు.

## గడప గడపకు కైలే అనిల్ కుమార్



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి మే 16:పామర్రు మండలంలోని ప్రాకర్ల గ్రామంలో గడప గడపకు - మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులుకైలే అనిల్ కుమార్,జగనన్న పరిపాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు...

## తస్మాత్ జాగ్రత్త

గోకవరం ప్రజాపాలన విలేకరి మే16: గోకవరం మండలంలో కొన్ని గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీపై లోన్ లు ఇప్పిస్తానని అందుకు పదివేల రూపాయలు చెల్లించాలని అమాయకులను మభ్యపెడుతూ డబ్బులు వసూలుకు తెగబడినట్లు సమాచారం వచ్చింది...పైగా తాను రిపోర్టర్ నని తన ద్వారా పని అవుతుందని చెప్పుకుంటున్నట్టు తెలిసింది...అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించే బాధ్యత అధికారులపై ఉంది.. దానికోసం ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు.. కాబట్టి మీ ప్రాంతంలో ఇటువంటి వ్యక్తులు ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే దయచేసి అధికారుల దృష్టికి తీసుకు రండి. మీమీ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించండి.

# 'పుష్ప' సాయంతో హద్దులు దాటేయబోతున్న అందాలరాముడు



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన పుష్ప సినిమా బాలీవుడ్ లో మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. బాలీవుడ్ లో పుష్ప సినిమా తో అల్లు అర్జున్ కు మంచి గుర్తింపు దక్కింది. పాన్ ఇండియా స్టార్ హీరోగా బన్నీకి మంచి మార్కులు పడ్డాయి. సుకుమార్ మరియు రష్మిక మందన్నాలు పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు దక్కించుకున్నారు.పుష్ప సినిమాలో మంగళం శీను పాత్రలో కనిపించిన సునీల్ కూడా బాగా ఫేమస్ అయ్యాడు. బాలీవుడ్ లో ఆ పాత్ర గురించి.. ఆ పాత్రలో నటించిన సునీల్ గురించి జనాలు బాగా మాట్లాడుకున్నారు.దాంతో ఇప్పుడు హిందీలో సునీల్ కు అవకాశం వచ్చిందనే వార్తలు వస్తున్నాయి. గతంలో కూడా ఒకటి రెండు సార్లు సునీల్ కు హిందీ ఆఫర్లు వచ్చాయట కాని అవి చిన్న చితకా సినిమాలు అవ్వడంతో ఆసక్తి చూపించలేదు.ఈసారి మాత్రం సునీల్ కు ఒక మంచి నిర్మాణ సంస్థ వారు తాము స్టార్ హీరోతో నిర్మించబోతున్న సినిమా కోసం ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. కమెడియన్ పాత్ర కోసం కాకుండా విలన్ పాత్ర కోసం వారు సునీల్ సంప్రదించారని తెలుస్తోంది. బాలీవుడ్ లో మన స్టార్ లు ఈమధ్య నటించడం చాలా కామన్ అయ్యింది. ఇప్పుడు సునీల్ కూడా ఎంట్రీకి సిద్దం అయ్యాడు.సునీల్ తెలుగు లో ఎంట్రీ ఇచ్చి రెండు దశాబ్దాలకు పైగానే అయ్యింది. ఈ రెండు దశాబ్దాల కాలంలో సునీల్ మొదటగా కమెడియన్ గా సినిమాలు చేశాడు. ఆ తర్వాత అందాల రాముడు సినిమా తో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. హీరోగా అయిదు ఆరు సంవత్సరాల పాటు బిజీగా సినిమాలు చేశాడు. కాని కాలం కలిసి రాక పోవడంతో సునీల్ వరుసగా ఫ్లాప్ లు చవిచూడాల్సి వచ్చింది.ఇప్పుడు ఆయన మళ్లీ కమెడియన్ గా సినిమాలు చేస్తూనే అప్పుడప్పుడు సెకండ్ హీరోగా లేదా మెయిన్ హీరోగా సినిమాలు చేస్తున్నాడు. ఈ సమయంలోనే పుష్ప కారణంగా బాలీవుడ్ లో మంచి గుర్తింపు రావడం.. తద్వారా బాలీవుడ్ నుండి పిలుపు రావడంతో ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ లో సునీల్ ఇప్పటికే చేయాల్సిందని... ఇప్పటికైనా సునీల్ కు బాలీవుడ్ ఛాన్స్ రావడం ఆనందం

# మళ్లీ వచ్చేస్తున్న శంకరాభరణం మేకర్స్

తెలుగులో క్లాసికల్ మూవీగా నిలిచిన చిత్రం 'శంకరా భరణం'. శాస్త్రీయ సంగీతానికి మానవతా విలువలకు పెద్ద పీట వేస్తూ కళాతపస్వీ కె. విశ్వనాథ్ తెరకెక్కించిన అద్భుతం ఈ చిత్రం. ఈ మూవీతో పాటు ఎన్నో అత్యుత్తమ చిత్రాలని అందించి తెలుగు చిత్ర సీమలో తమకంటూ ప్రత్యేకతని చాటుకున్నారు సూర్ణోదయ మూవీ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వరరావు. ఆయన తరువాత ఈ సంస్థని మళ్లీ వారి వారసులు పునరుద్ధరించలేదు. కానీ ఆ తరువాతి తరం మళ్లీ సినిమాల నిర్మాణం చేపట్టింది.శ్రీజ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై ఏడిద శ్రీరామ్ సమర్పణలో ఏడిద శ్రీరామ్ కూతురు ఏడిద శ్రీజ నిర్మాణ రంగంలోకి అడుగుపెడుతున్నారు. ఆమె నిర్మిస్తున్న తాజా చిత్రం 'ఫస్ట్ డే ఫస్ట్ షో'.ఈ చిత్రానికి 'జాతిరత్నాలు' ఫేమ్ అనుదీప్ కె.వి స్టోరీ స్క్రీన్ ప్లే డైలాగ్స్ అందిస్తున్నారు. వంశీధర్ గౌడ్ లక్ష్మీ నారాయణ .పి ఈ సినిమా ద్వారా దర్శకులుగా పరిచయం కాబోతున్నారు. ఫ్యాన్స్ ఫస్ట్ డే ఫస్ట్ షో సినిమా చూడాలని టికెట్ ల కోసం ఎదురుచూస్తుంటారు.ఇదే కథని ఎంటర్ టైన్ మెంట్ ని జోడించి వంశీధర్ గౌడ్ లక్ష్మీ నారాయణ .పి తెరకెక్కించబోతున్నారు. విభిన్నమైన కథ కథనాలతో ఆద్యంతం వినోదభరితంగా తెరకెక్కనున్న ఈ మూవీలోశ్రీకాంత్ రెడ్డి సంచిత బసు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.'జాతిరత్నాలు' చిత్రాన్ని ఫన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కించి బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకున్న అనుదీప్ కె.వి ఈ చిత్రానికి కథ స్క్రీన్ ప్లే డైలాగ్స్ అందిస్తుండటంతో ఈ చిత్రంపై సహజంగానే అంచనాలు మొదలయ్యాయి.కొత్త కథతో అభిమానులని విశేషంగా ఆకట్టుకునే కథనంతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంగీతం రధన్ స్క్రీన్ ప్లే అనుదీప్ కల్యాన్ వంశీధర్ గౌడ్ డైలాగ్స్ అనుదీప్ కె.వి ఫొటోగ్రఫీ ప్రశాంత్ అంకిరెడ్డి ఎడిటింగ్ మాధవ్ ఆర్ట్ సీహెచ్ శంకర్ పాటలు రామజోగయ్యశాస్త్రి వంశీధర్ గౌడ్ వాసు.

# ఇంకా ఎన్నాళ్లు ఈ ఎదురు చూపులు వంశీ గారు..!




క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ సాలిడ్ సక్సెస్ ను దక్కించుకుని చాలా సంవత్సరాలు అయ్యింది. ఆయన మళ్లీ మునుపటి ఫామ్ కు వస్తాడు.. ఆయన నుండి అద్భుతమైన కళాఖండాలు చూస్తామని ఆయన అభిమానులు నమ్మకంతో ఉన్నారు. కళాఖండాలు ఏమో కాని కనీసం సాధారణ సినిమాలు కూడా ఆయన నుండి రావడం లేదు అంటూ సాధారణ సినీ ప్రేక్షకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.కృష్ణవంశీ గత చిత్రం విడుదల అయ్యి ఏళ్లకు ఏళు అవుతుంది. ఇప్పటి వరకు తదుపరి సినిమాను విడుదల చేయలేదు. క్రియేటివ్ డైరెక్టర్ కాస్త మొదటి సారి రీమేక్ సినిమాకు సిద్దం అయ్యాడు. సరే తనేదైనా కొత్తగా ట్రై చేస్తాడేమో అంటూ ఆ రీమేక్ కోసం కూడా అభిమానులు మరియు సినీ ప్రేమికులు దాదాపు నాలుగు ఏళుగా ఎదురు చూస్తూనే ఉన్నారు.రాజమౌళి సినిమా కోసం ఎదురు చూసినట్లుగా కృష్ణవంశీ రంగమార్తాండ సినిమా కోసం వెయిట్ చేయాల్సి వస్తుంది. సరే రెండేళ్ల పాటు కరోనా వల్ల సినిమా ముందుకు సాగలేదు. మరి ఇప్పటికైనా సినిమా ను విడుదల చేయాలి కదా.. ఆ మధ్య షూటింగ్ కు గుమ్మడి కాయ కొట్టినట్లుగా స్వయంగా సోషల్ మీడియా ద్వారా యూనిట్ సభ్యులు చెప్పుకొచ్చారు. కాని మళ్లీ షూటింగ్ చేసినట్లుగా వార్తలు వచ్చాయి.షూటింగ్ ముగిసింది అన్న తర్వాత మళ్లీ షూటింగ్ చేశారు అంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. సరే సినిమా గురించి కొన్ని పుకార్లు వచ్చినా... నెగిటివ్ వార్తలు వచ్చినా కూడా ఒక వర్గం వారు కృష్ణవంశీని అమితంగా ఇష్టపడుతారు. అందుకే వారు రంగమార్తాండ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. అది కాకుండా రంగ మార్తాండ ఒక విభిన్నమైన సినిమా గా నిలుస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతుంది. మరాఠి మూవీ నటసామ్రాట్ కు రీమేక్ అన్నట్లుగా రంగ మార్తాండ రూపొందింది. ప్రకాష్ రాజ్ కీలక పాత్రలో నటించిన ఈ సినిమా లో బ్రహ్మానందం.. రాహుల్ సిప్లిగంజ్.. శివాత్మిక.. అనసూయ ఇంకా పలువురు నటీ నటులు ఈ సినిమాలో కనిపించబోతున్నారు. దాంతో సినిమా పై జనాల్లో ఆసక్తి పెరిగింది.సినిమా గురించి ఎక్కువ వార్తలు రావడంతో అంచనాలు పెరిగాయి. కాని సినిమా మరీ ఆలస్యం అవుతుండటంతో ప్రేక్షకులు అసంతృప్తితో ఉన్నారు. నాలుగేళ్లుగా సినిమా కోసం వెయిట్ చేస్తున్నాం. ఇంకా ఎప్పటికి సినిమాను విడుదల చేస్తారు అనే విషయంలో కృష్ణవంశీ క్లారిటీ ఇవ్వాలంటూ అభిమానులు డిమాండ్ చేస్తున్నారు. ఓటీటీ నుండి ఆఫర్ వస్తుందని.. కృష్ణవంశీ ఆ విషయంలో ఆసక్తిగా లేరని థియేటర్ రిలీజ్ కోసం ప్లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. థియేటర్ రిలీజ్ ఎప్పుడు ఉండేది మాత్రం క్లారిటీ లేదు. ఇప్పటి వరకు ఎలాంటి అప్డేట్ ను ఇవ్వలేదు కనుక ఈ ఏడాది చివరి వరకు సినిమా విడుదల కోసం ఆగాల్సి రావచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# బెస్ట్ ప్రెండ్ రాగిని పెళ్లిలో రష్మిక ఇలా?



కూర్గ్ బ్యూటీ రష్మిక మందన్న ఇటీవల బెంగుళూరు ఎయిర్ పోర్టులో చిక్కిన సంగతి తెలిసిందే. బ్లాక్ కలర్ దుస్తుల్లో బ్యాగ్ తగిలించుకుని హడావుడిగా ఫ్లైట్ ఎక్కడానికి వెళ్తోన్న వైనాన్ని గమనించాం. దీంతో రష్మిక ఎక్కడికి ఇంత హడావుడిగా బయల్దేరింది? 'యానిమల్ ' షూటింగ్ కోసం ఇలా హడావుడి పడుతుందా? అని సందేహాలు వ్యక్తం అయ్యాయి.అయితే ఈ టెన్షన్ అంతా స్నేహితురాలి పెళ్లి కోసమని వెలుగులోకి వచ్చింది. తాజాగా రష్మిక తన స్నేహితులందరితో కలిసి దిగిన ఓ ఫోటోని ఇన్ స్టా వేదికగా షేర్ చేసింది. దీంతో అసలు విషయం బయటకు వచ్చింది. రష్మిక తన చిన్న నాటి స్నేహితురాలి పెళ్లి కోసమే వెళ్లినట్లు రివీల్ చేసింది. అలాగే ఈ ఫోటోని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.నటిగా ఈ ప్రపంచానికి పరిచయం కాకముందు నా లైఫ్ ఇలా ఉండేదని తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాల్ని పంచుకుంది. అవేంటో ఆమె మాటల్లోనే తెలుసుకుందాం. ఈరోజు నాకు బాగా దగ్గరైన రాగిని పెళ్లి. ఈరోజు దాటితే తర్వాత ఆమెతో ఫోటో కూడా దిగలేను. ప్రపంచం కోసం ఈరోజుని మిస్ చేసుకోవాలనుకోవడం లేదు.తెల్లవారుజామున 4 గంటలకు ఫ్లైట్ మిస్ అవ్వడం.. మరో ఫ్లైట్ కూడా నాలుగైదు సార్లు ఆలస్యం కావడం. ఇలా వరుస ఇబ్బందులతో పెళ్లికి వెళ్లగలానా? లేదా? అని సందేహం వచ్చింది. కానీ దేవుడి దయల వల్ల ఎలాగో పెళ్లి సమయానికి హాజరయ్యాను. ఈ అమ్మాయిల ఉన్న గుంపులోనే నేను పెరిగి పెద్దదాన్ని అయ్యాను. 17 ఏళ్ల వయసు నుంచి నాకు తెలుసు. ఇప్పటికి వీళ్లలో ఏ మార్పు రాలేదు. నన్ను ఎంతో సంతోషంగా చూసుకున్నారు. ఈరోజు వీళ్లందర్నీ కలవడం ఎంతో సంతోషంగా ఉంది. నా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాన్ని ఈ సందర్భంగా చెప్పాలనుకుంటున్నా. రష్మిక నే యువతి పరిచయం కాకముందు ఇలా ఉండేదాన్ని. ఇప్పటికీ ఆమెలో ఎలాంటి మార్పు రాలేదని" రష్మిక తెలిపింది. స్నేహితులంతా పెళ్లి సందర్భంగా అంతా అందంగా ముస్తాబైన ఫోటోల్ని రష్మిక అభిమానులకు షేర్ చేసింది. రష్మిక స్నేహానికి ఎంత విలువ ఇస్తుందన్నది అర్థమవుతుంది. 17 ఏళ్ల వయసులో మొదలైన స్నేహాన్ని ఇప్పటికీ మర్చిపోకుండా అలాగే కంటున్యూ చేస్తుంది. అప్పటి నుంచి స్నేహితులకు టచ్ లోనే ఉంటుంది. పెళ్లిళ్లు..పెరాంటాలకు ఆహ్వానిస్తే తప్పక హాజరవుతుంది. తన స్టార్ డమ్ ని మర్చిపోయి సాధరణ అమ్మాయిలా అందరితో కలిసిపోవడం రష్మిక గొప్పతనమే అనాలి.

# అందరి దృష్టి ప్రశాంత్ నీల్ లైనప్ పైనే..!



బాహుబలి తర్వాత రాజమౌళి ఆర్ ఆర్ ఆర్ సినిమాను చేశాడు.. ఆర్ ఆర్ ఆర్ సినిమా విడుదల కాకముందే రాజమౌళి తదుపరి సినిమా మహేష్ బాబుతో అంటూ క్లారిటీ వచ్చింది. మహేష్ బాబు తర్వాత సినిమా ఏంటి అనే విషయం లో రాజమౌళి నుండి ఎలాంటి క్లారిటీ లేదు. కనుక ఆయన అభిమానుల్లో ఎలాంటి కన్ఫ్యూజన్ లేదు. కాని కేజీఎఫ్ దర్శకుడి విషయంలో అభిమానులు గందరగోళంలో ఉన్నారు.కేజీఎఫ్ 2 సినిమా విడుదల కాకుండానే సలార్ సినిమాను మొదలు పెట్టిన విషయం తెల్సిందే. సలార్ సినిమా ఇప్పటికే 30 శాతం వరకు పూర్తి అయ్యిందని వార్తలు వస్తున్నాయి. సలార్ సినిమాను ఈ ఏడాది చివరి వరకు పూర్తి చేయాలనే పట్టుదలతో కనిపిస్తున్నాడు. మేకర్స్ కూడా అదే విషయాన్ని చెప్పుకొచ్చారు. ప్రశాంత్ నీల్ సలార్ తర్వాత చేయబోతున్న సినిమా ఏంటీ అనే విషయం లో ఒక క్లారిటీ రావడం లేదు.నిన్న మొన్నటి వరకు ఎన్టీఆర్ 31వ సినిమాను ప్రశాంత్ నీల్ తన సలార్ తర్వాత సినిమా గా చేస్తాడని అంతా భావించారు. కాని ఇప్పుడు కేజీఎఫ్ నిర్మాత ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రశాంత్ నీల్ సలార్ తర్వాత చేయబోతున్న సినిమా కేజీఎఫ్ 3 అన్నట్లుగా చెప్పుకొచ్చాడు. దాంతో ఎన్టీఆర్31 సినిమా పరిస్థితి ఏంటీ అంటూ అంతా కూడా గందరగోళంలో ఉన్నారు.కేవలం ఎన్టీఆర్ సినిమా మాత్రమే కాకుండా రామ్ చరణ్ తో కూడా ఒక సినిమాను చేసేందుకు ప్రశాంత్ నీల్ కమిట్ అయ్యాడు. అందుకు సంబంధించిన అడ్వాన్స్ ను కూడా తీసుకున్నాడు. ఇప్పుడు రామ్ చరణ్ సినిమాను పక్కకు పెట్టే ఛాన్స్ లేదు. కనుక చరణ్ తో ఎప్పుడు సినిమా తీస్తారు అంటూ ప్రశాంత్ నీల్ ను మెగా ఫ్యాన్స్ సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తున్నారు.ఆ మధ్య మహేష్ బాబుతో కూడా ప్రశాంత్ నీల్ సినిమా అన్నారు. తమిళ హీరోలు మరియు బాలీవుడ్ హీరోలతో కూడా ఈ యన సినిమాలు ఉంటాయనే వార్తలు వస్తున్నాయి. ఇన్ని సినిమాలు ఉన్న సమయంలో ఏ సినిమా ఎప్పుడు వస్తుంది.. ఎవరితో ప్రశాంత్ నీల్ సినిమా పట్టాలెక్కబోతుంది అనే విషయాలపై క్లారిటీ రావాల్సిన అవసరం ఉంది.జాతీయ మీడియా నుండి గల్లీ మీడియా వరకు ప్రశాంత్ నీల్ సినిమాల లైనప్ గురించి మాట్లాడుతున్నారు. కనుక ప్రశాంత్ నీల్ ఆ విషయమై క్లారిటీ ఇవ్వాలని అంతా కోరుకుంటున్నారు. అందరు ఏమో కాని ఎన్టీఆర్ 31 ఎప్పుడు ఉంటుంది అనే విషయం లో క్లారిటీ ఇవ్వాల్సిందిగా చాలా మంది కోరుతున్నారు.

# లైఫ్ అంటే ఇట్టా ఉండాలంటున్న పూజా హెగ్డే !




విక్టరీ వెంకటేష్ మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోలుగా టాలెంటెడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'ఎఫ్ 3' సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి లైఫ్ అంటే ఇట్టా ఉండాలా అనే సాంగ్ ప్రోమోను విడుదల చేసారు మేకర్స్. పూజా హెగ్డే చేసిన ఈ స్పెషల్ సాంగ్ లో వెంకీ వరుణ్ పోటీ పడి మరీ స్టెప్స్ వేశారు. ఈ ప్రోమోలో పూజా గ్లామర్ హైలైట్ గా ఉంది. ఎఫ్ 3లోనే అసలు సిసలైన స్పెషల్ సాంగ్ గా ఈ సాంగ్ రాబోతుంది.ఇక ఎఫ్ 2 కి సీక్వెల్ అంటేనే ప్రేక్షకులకు భారీ అంచనాలు ఉంటాయి. అందుకే మొదటి నుండి అనిల్ రావిపూడి ఈ సినిమా పై మరింత కేర్ తీసుకుని చాలా జాగ్రత్తగా సినిమా తీశాడు. రాక్స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకి సంగీతం అందిస్తున్నాడు. తన ఎనర్జిటిక్ సాంగ్స్ తో సినిమా స్థాయిని పెంచుతున్నాడు దేవి. దిల్ రాజు సమర్పకుడిగా వ్యవహరిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com